Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
25-12-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక:43

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసి మాట్లాడా

**శ్రీతేజ్ కుటుంబ బాధ్యతను తీసుకోవడంపై చర్చించా**

**సినిమా వాళ్లందరం సీఎంను కలుస్తాం: దిల్ రాజు**

**పరిశ్రమకు, సర్కారుకు వారధిలా ఉంటానని వెల్లడి**

**సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని స్పష్టీకరణ**



హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో గాయపడి ఆస్పత్రిలో ఉన్న శ్రీతేజ్ కుటుంబ బాధ్యతను తీసుకోవడంపై తాను సీఎంతో చర్చించానని.. ఆయన ఓకే అన్నారని, ఆయన ఆదేశాల మేరకు బాలుణ్ని పరామర్శించడానికి వచ్చానని ఎఫ్‌డీసీ చైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజు అన్నారు. అలాగే.. చిత్ర పరిశ్రమను ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుందంటూ కొందరు మాట్లాడుతున్నారని, అందులో నిజం లేదని ఆయన స్పష్టం చేశారు.

మిగతా 2లో



## ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు

**మిజోరాంకు జనరల్ వీకే సింగ్**

**5 రాష్ట్రాలకు కొత్త గవర్నర్ల నియామకం**




## దేశం గర్వించదగ్గ గొప్ప నేత

**హైదరాబాద్‌లో జరిగినవాజ్‌పేయి స్మారకోపన్యాసంలో బీజేపీ ఎంపీ సుధాన్షు త్రివేది**

**సిద్ధాంతానికి కట్టుబడ్డ వ్యక్తి వాజ్‌పేయి అని కొనియాడిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

హైదరాబాద్: దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుల్లో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ముఖ్యులని బీజేపీ రాజ్యసభ సభ్యుడు సుధాన్షు త్రివేది కొనియాడారు. వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం హైదరాబాద్‌లో అటల్ బిహారీ వాజ్‌పేయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్మారకోపన్యాసంలో త్రివేది ప్రసంగించారు. దేశ చరిత్రలో ఇప్పటివరకు నాయకులుగా పుట్టి ప్రధాని పగ్గాలు చేపట్టింది ఇద్దరేనని.. వారిలో

మిగతా 2లో

# 3.30 గంటలు.. 20 ప్రశ్నలు

**చిక్కడపల్లి ఠాణాలో అల్లు అర్జున్ భావోద్వేగం!.. తొక్కిసలాట దృశ్యాలు చూసి చలించిన బన్నీ**

- అతడి తరపు న్యాయవాది సమక్షంలో విచారణ
- ఉదయం 11:05 నుంచి మధ్యాహ్నం 2:45 దాకా..
- సినిమాకి నేరుగా వెళ్లక రోడ్‌షో ఎందుకు చేశారు?
- అనుమతి లేనిదే రోడ్ షో చేయడం తప్పని తెలీదా?
- రేవతి చనిపోయిన విషయం మీకెప్పుడు తెలిసింది?
- వెళ్లిపోవాలని ఏసీపీ చెప్పినా.. ఎందుకు వెళ్లలేదు?
- దర్యాప్తు జరుగుతుండగా ప్రెస్‌మీట్ ఎలా పెట్టారు?
- 20 ప్రశ్నలు..! ఒకట్రెండు తప్ప అన్నింటికీ జవాబు
- ఎప్పుడు పిలిచినా విచారణకు వస్తానని స్పష్టీకరణ
- మూడుసార్లు విరామం.. బన్నీకి టీ ఇచ్చిన పోలీసులు
- ఠాణా వద్దకు భారీగా అభిమానులు.. స్వల్ప ఉద్రిక్తత




హైదరాబాద్: 'తగ్గేదే లే' అని సినిమాలో డైలాగులు చెప్పిన నటుడు అల్లు అర్జున్.. నిజ జీవితంలో పోలీసుల విచారణలో కాస్తంత వెనక్కి తగ్గారా? తప్పు ఒప్పుకొని కంటతడి కూడా పెట్టారా? అంటే.. పోలీసు వర్గాలు ఇందుకు ఔననే సమాధానమే ఇస్తున్నాయి. ఆ వర్గాలు చెబుతున్నదాని ప్రకారం.. సంధ్య థియేటర్ వద్ద జరిగిన దుర్ఘటనకు తాను కారణం కాదని ఇన్నిరోజులుగా చెబుతున్న బన్నీ.. తనవల్ల పెద్ద తప్పు జరిగిపోయిందంటూ మంగళవారం పోలీసుల వద్ద విచారం వ్యక్తం చేశారు! తోపులాటలో కిందపడి అపస్మారకస్థితిలోకి వెళ్లిన రేవతి, శ్రీతేజ్‌ను బతికించడం కోసం పోలీసులు సీపీఆర్ చేసిన వీడియోని చూసి ఆయన కంటతడి పెట్టుకున్నారు!! తొక్కిసలాటకు సంబంధించి పోలీసులు చూపిన 10 నిమిషాల వీడియో చూసి ఆయన భావోద్వేగానికి గురైనట్టు సమాచారం. 'పుష్ప-2' ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసుకు సంబంధించి విచారణకు

మిగతా 2లో

## సంక్రాంతికి 'సహకార' పోస్టుల భర్తీ!

- వ్యవసాయ మార్కెట్ కమిటీల పదవులు కూడా..
- ఏఎంసీ చైర్మన్ పదవుల్లో సగం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు
- క్షేత్ర స్థాయిలో 10 వేల పదవులు దక్కే అవకాశం
- కూటమి నేతలకు కొత్త సంవత్సరం బహుమతి

అమరావతి: రాష్ట్రంలో కూటమి పార్టీల నేతలకు కొత్త సంవత్సరం ఆరంభంలోనే నామినేటెడ్ పదవుల బహుమతి లభించనుంది. సహకార సంస్థలు, మార్కెట్ కమిటీల పదవులను జనవరిలో భర్తీ చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకూ దాదాపు 10వేల పదవులు క్షేత్రస్థాయి నేతలకు దక్కనున్నాయి. వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేలోపు వాటికి నామినేటెడ్ పాలక వర్గాలను నియమించాలని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 2,300 వ్యవసాయ సహకార సొసైటీలు ఉన్నాయి. వీటిలో ఒక్కోదానికి చైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులను నామినేట్ చేయడం ద్వారా





## తప్పు జరిగితే.. వేటు తప్పదు!

**ఇందిరమ్మ ఇళ్ల పథకంలో.. అవినీతి, అక్రమాలకు ఆస్కారమివ్వొద్దు**

**పేదవారికి ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం**

**ఇందిరమ్మ కమిటీలతో లబ్ధిదారుల ఎంపిక**

**సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణం ప్రారంభం**

**అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి**

హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో అవినీతి, అక్రమాలకు ఆస్కారం ఇవ్వొద్దని

మిగతా 2లో

## త్వరలో రూ.400 కోట్లు విడుదల

- మా ప్రభుత్వం వచ్చేనాటికి గ్రామ పంచాయతీలకు ఉన్న బకాయిలు రూ. 1,300 కోట్లు: భట్టి
- బిల్లులు పెండింగ్‌లో పెట్టిన బీఆర్ఎస్ నేతలు
- ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని వ్యాఖ్య



హైదరాబాద్: గ్రామ పంచాయతీల్లో అప్పులు చేసి అభివృద్ధి పనులు చేసిన అప్పటి సర్పంచులకు త్వరలోనే రూ.400 కోట్లు విడుదల చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. గత ప్రభుత్వం వారితో అభివృద్ధి పనులు చేయించి.. నిధులు విడుదల చేయకుండా వారిని రోడ్డుపై వదిలేసిందని మండిపడ్డారు. అందువల్ల పంచాయతీ బకాయిలపై బీఆర్ఎస్ నాయకులు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని

మిగతా 2లో



# ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసి మాట్లాడా

(మొదటి పేజీ తరువాయి)

"చిత్ర పరిశ్రమకు అన్ని రకాలుగా అండగా ఉంటామని, ఎఫ్‌డీసీ ద్వారా సహాయసహకారాలు అందిస్తామని సీఎం రేవంత్ చెప్పారు. ప్రభుత్వానికి, పరిశ్రమకు మధ్య అనుసంధానకర్తగా ఉంటూ ఎలాంటి సమస్యలూ లేకుండా చూసుకునే బాధ్యతను ముఖ్యమంత్రి నాకు అప్పగించారు. బుధవారం లేదా గురువారం సమయం ఇస్తానన్నారు. దీనిపై పలువురు సినీ పెద్దలతో మాట్లాడాను. ఇండస్ట్రీ తరఫున అందరం వెళ్లి సీఎంను కలుస్తాం" అని దిల్ రాజు వెల్లడించారు. కిమ్స్‌లో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను మంగళవారం ఆయన పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. శ్రీతేజ్ కోలుకుంటున్నాడని.. అతడి ఆరోగ్యం మెరుగైనట్లు వైద్యులు చెప్పారని వెల్లడించారు. 'వెంటిలేటర్ తొలగించి రెండు రోజులైందట. ఆ తర్వాత కూడా రికవరీ కనిపిస్తోంది. కాబట్టి త్వరలోనే కోలుకుంటాడు" అని పేర్కొన్నారు. 'పుష్ప' ప్రీమియర్ షో సమయంలో జరిగిన సంఘటన దురదృష్టకరమని.. ఎవరూ కావాలని చేయరని ఆయన వ్యాఖ్యానించారు. తాను వేరే కార్యక్రమంలో పాల్గొనడానికి అమెరికాకు వెళ్లానని, తిరిగి రాగానే సీఎం రేవంత్‌రెడ్డిని కలిశానని చెప్పారు. తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన రేవతి కుటుంబాన్ని సినీ పరిశ్రమ, ప్రభుత్వం కలిసి అన్ని రకాలుగా ఆదుకుంటాయని తెలిపారు. ఎఫ్‌డీసీ చైర్మన్‌గా ఆ బాధ్యతను సీఎం రేవంత్ రెడ్డి తనకు అప్పగించారని.. తానే ఆ పనులన్నీ చూసుకుంటానని వెల్లడించారు. 'అల్లు అర్జున్ ద్వారా కూడా వారి కుటుంబానికి అందాల్సిన సాయం అందుతుంది. ఇండస్ట్రీ పెద్దగా.. అల్లు అర్జున్‌ను కూడా కలిసి ఆయన స్పందన కూడా తెలియజేస్తాను. ఇండస్ట్రీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేస్తూ ఈ సమస్యలన్నీ త్వరలోనే సమసిపోయేందుకు కృషి చేస్తాను' అని దిల్ రాజు పేర్కొన్నారు. రేవతి భర్త భాస్కర్‌కు సినీ పరిశ్రమలో ఏదో ఒక ఉద్యోగం వచ్చే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా కూడా ఆ కుటుంబానికి వీలైనంత సహకారం అందిస్తామన్నారు.

# దేశం గర్వించదగ్గ గొప్ప నేత

వాజ్‌పేయి అయితే మరొకరు నరేంద్ర మోదీ అన్నారు. వాజ్‌పేయి ఆలోచలను ప్రధాని మోదీ అనుసరిస్తున్నారని త్రివేది చెప్పారు. దేశంలో మౌలికవసతుల కల్పనకు వాజ్‌పేయి బీజం వేస్తే దాన్ని మోదీ వటవృక్షం చేశారన్నారు. విద్యతోపాటు, నైపుణ్యం, డిజిటల్ విద్య, డిజిటల్ ఎకానమీ వరకు అన్నింటినీ గ్రామాల చెంతకు చేర్చారని ప్రశంసించారు. నాటి వాజ్‌పేయి ప్రభుత్వం దేశ అణ్వస్త్ర సామర్థ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తే ప్రస్తుతం మోదీ సర్కారు అణ్వాయుధాలను భూమ్యాకాశాల నుంచి ప్రయోగించే సామర్థ్యానికి తీసుకెళ్లిందని గుర్తుచేశారు. అనంతరం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పాయ్ పేరు కాదని, ఒక చరిత్ర అని అన్నారు. దేశ ప్రధానిగా, కేంద్రమంత్రిగా, ప్రతిపక్ష నాయకుడిగా, పార్టీ అధినేతగా వేలెత్తి చూపించలేని పనితీరుతో అందరినీ మెప్పించారన్నారు. చివరి శ్వాస వరకు జాతీయ వాదానికి, నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన వ్యక్తి అని కొనియాడారు. అటల్‌జీ స్ఫూర్తితో ముందుకు వెళ్తున్నామన్నారు. మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ వాజ్‌పేయిని ప్రజలు దేశానికి ఒక కాంతిరేఖగా గుండెల్లో దాచుకున్నారన్నారు. అలాంటి వ్యక్తి పాలనలో పనిచేసే అవకాశం లభించిందని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎంపీలు రఘునందన్‌రావు, ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, వాజ్‌పేయి ఫౌండేషన్ చైర్మన్ సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు

న్యూఢిల్లీ/:రాష్ట్రానికి చెందిన కంభంపాటి హరిబాబు ఒడిశా నూతన గవర్నర్‌గా నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన మిజోరాం గవర్నర్‌గా ఉన్నారు. ఐదు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఒడిశా గవర్నర్ పదవికి రఘుబర్ దాస్ చేసిన రాజీనామాను ఆమోదించిన రాష్ట్రపతి ఆయన స్థానంలో హరిబాబును నియమించారు. కేరళ గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్‌ను బిహార్‌కు, బిహార్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కేరళకు బదిలీ చేశారు. మణిపూర్ గవర్నర్‌గా కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి అజయ్‌కుమార్ భల్లాను, మిజోరాం గవర్నర్‌గా జనరల్ విజయ్‌కుమార్ సింగ్‌ను నియమించారు. ఇటీవల అస్వస్థతకు గురైన హరిబాబును ప్రధాని మోదీ ఫోన్‌లో పరామర్శించినట్లు తెలిసింది. కాగా, ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు నియమితులు కావడం సంతోషకరమని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఆయన నియామకంతో ఏపీ, ఒడిశా సరిహద్దు సమస్యలతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి, ఇరు రాష్ట్రాల అభివృద్ధికి ఆస్కారం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కామాంధుడికి 20 ఏళ్ల జైలు



జగిత్యాల జోన్: బాలునిపై అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితునికి 20 ఏళ్ల జైలుశిక్ష, రూ.2వేల జరిమానా విధిస్తూ జగిత్యాల ప్రధాన న్యాయమూర్తి, జిల్లా పోక్సో కోర్టు ఇన్‌చార్జి జడ్జి నీలిమ సోమవారం తీర్పు చెప్పారు. మెట్‌పల్లి సీఐ నిరంజన్ రెడ్డి కథనం ప్రకారం.. 2019 ఏప్రిల్ 4న జిల్లాలోని మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామ శివారులోని మామిడి తోటలో కాయలు తెంపుకొందామంటూ అదే గ్రామానికి చెందిన గోలి సాయికుమార్.. ఒక బాలుడిని వెంటబెట్టుకుని వెళ్లాడు. అక్కడ బాలునిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. దీనిపై బాధితుని కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. అప్పటి ఎస్ఐ పృథ్వీధర్ కేసు నమోదు చేశారు. కేసు విచారణ చేపట్టిన అప్పటి సీఐ రవికుమార్ నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన జడ్జి.. నిందితుడు సాయికుమార్‌కు 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

# తప్పు జరిగితే.. వేటు తప్పదు!

(మొదటి పేజీ తరువాయి)



గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. ఎక్కడైనా చిన్న తప్పు జరిగినట్లు తేలినా వేటు తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో అర్హులైన పేదవారికి ఇల్లు ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, అధికారులు కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఏ అధికారిపైనా తనకు ఎలాంటి అభిప్రాయమూ, కోపతాపాలు లేవని, కేవలం పేదవారికి ఇళ్లు ఇవ్వాలనే తపన మాత్రమే ఉందని తెలిపారు. అధికారులు ఎలాంటి ఒత్తిడి, ప్రలోభాలకు గురికాకుండా పథకాన్ని సక్రమంగా అమలు చేయాలన్నారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లోని గృహనిర్మాణ సంస్థ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం, దరఖాస్తుల పరిశీలన సంబంధిత అంశాలపై ఆ శాఖ కార్యదర్శి బుద్ధప్రకాశ్, మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్‌లతో కలిసి మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇళ్ల నిర్మాణ పనులు చేసేవారికి గ్రీన్‌చానల్ ద్వారా నిధులు విడుదల చేద్దామని, కాంట్రాక్టర్లు ముందుకొస్తే పనులు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం 33 జిల్లాలకు కొత్తగా నియమితులైన ప్రాజెక్టు డైరెక్టర్లకు, పదోన్నతులు పొందినవారికి సంబంధిత పత్రాలను మంత్రి అందజేశారు. ఈ నెల 27న అన్ని కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తానన్నారు.

**గృహనిర్మాణ సంస్థకు పూర్వ వైభవం..**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించడంతో గృహనిర్మాణ సంస్థ కార్యాలయానికి పూర్వ వైభవం వచ్చిందని మంత్రి పొంగులేటి అన్నారు. సమీక్ష అనంతరం మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి సోమవారం నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 32 లక్షల దరఖాస్తుల పరిశీలన జరిగిందని తెలిపారు. జనవరి మొదటి వారంలో 80 లక్షల దరఖాస్తుల పరిశీలన పూర్తవుతుందని, ఆ తర్వాత లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేసి సంక్రాంతి నాటికి ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. కేంద్రం అమలు చేసే పీఎంఏవై కింద ఏవైనా దరఖాస్తులు తిరస్కరణకు గురైతే.. వారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.

**నాలుగు దశల్లో ఆర్థిక సాయం..**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం విషయంలో వెనక్కి వెళ్లేదిలేదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇళ్లు మంజూరైన వారికి నాలుగు దశల్లో ఆర్థిక సాయం అందిస్తామన్నారు. పథకం అమలు పర్యవేక్షణకు విజిలెన్స్ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కాగా, హైదరాబాద్‌కు నాలుగువైపులా వంద ఎకరాల్లో ఇళ్ల నిర్మాణ ప్రాజెక్టులను చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. రాజీవ్ స్వగృహ పరిధిలోని వివిధ టవర్లను త్వరలో వేలం వేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశాన్ని లేవనెత్తగా.. రాజీవ్ స్వగృహ పరిధిలో వేలం వేసే టవర్లను తీసుకోవడానికి జర్నలిస్టులు సిద్ధంగా ఉంటే నిబంధనల ప్రకారం అందించేందుకు తమకెలాంటి ఇబ్బంది లేదన్నారు. ఈ విషయంపై మీడియా అకాడమీ చైర్మన్‌తో చర్చించాలని శాఖ ఎండీ గౌతమ్‌కు మంత్రి సూచించారు.

# 3.30 గంటలు.. 20 ప్రశ్నలు

(మొదటి పేజీ తరువాయి)



రావాలంటూ చిక్కడపల్లి పోలీసులు అల్లు అర్జున్‌కు నోటీసులిచ్చిన సంగతి తెలిసిందే. ఈమేరకు.. మంగళవారం ఉదయం 10.30 గంటలకు.. భార్య, కుమార్తె గేటుదాకా వచ్చి సాగనంపగా.. తండ్రి అల్లు అరవింద్, మామ చంద్రశేఖర్ రెడ్డి, బన్నీ వాసుతో కలిసి ఆయన జూబ్లీహిల్స్‌లోని తన ఇంటి నుంచి బయల్దేరారు. మరోవైపు.. చిక్కడపల్లిపోలీసులు ఠాణా పరిసరాల్లో భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. అటువైపు ఎలాంటి వాహనాలనూ అనుమతించలేదు. పాదచారులను సైతం రానివ్వలేదు. చుట్టుపక్కల ఉన్న దుకాణాలన్నింటినీ మూయించారు. ఇనుప బారికేడ్లు ఏర్పాటు చేశారు. 11.05 గంటలకు అల్లు అర్జున్ పోలీస్ స్టేషన్‌కు చేరుకోగానే గేట్లు మూసేశారు. అల్లు అరవింద్‌ను, చంద్రశేఖర్ రెడ్డిని, బన్నీ వాసును కిందే ఆపేసిన పోలీసులు.. బన్నీని ఠాణా మొదటి అంతస్తులోని ఏసీపీ కార్యాలయంలోకి తీసుకెళ్లారు. అక్కడ డీసీపీ ఆకాంక్ష్ యాదవ్, ఏసీపీ రమేశ్, ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ బృందం.. అల్లు అర్జున్ తరఫు న్యాయవాది సమక్షంలో విచారణ ప్రారంభించారు. మధ్యాహ్నం 2:45 వరకు.. మూడున్నర గంటలపాటు ఈ విచారణ కొనసాగింది. విచారణలో భాగంగా అల్లు అర్జున్‌పై పోలీసులు ప్రశ్నల వర్షం కురిపించినట్లు సమాచారం. విశ్వసనీయ వర్గాల ప్రకారం.. "ప్రీమియర్ షోకి హీరో హీరోయిన్‌లను రానివ్వొద్దంటూ పోలీసులు థియేటర్ యాజమాన్యానికి లిఖిత పూర్వకంగా తెలిపిన విషయం మీ దృష్టికి వచ్చిందా? రాలేదా? ఒకవేళ యాజమాన్యం ఆ విషయాన్ని మీ దృష్టికి తీసుకురావడంలో విఫలమైతే.. మీరు కుటుంబంతో పాటు ప్రీమియర్ షోకు వచ్చినప్పుడు నేరుగా థియేటర్‌లోకి వెళ్లకుండా బయట నుంచే ఓపెన్ టాప్ వాహనంలో నిలబడి చేతులు ఊపుతూ రోడ్‌షో ఎందుకు చేశారు? అలా చేయడానికి మీకు ఎవరు అనుమతి ఇచ్చారు? అనుమతి లేకుండా రోడ్‌షో చేయడం తప్పని మీకు తెలియదా? జరిగిన ఘోరం గురించి మీ దృష్టికి తెచ్చి.. వెంటనే అక్కణ్నుంచీ వెళ్లిపోవాలని సూచించినా ఎందుకు వెళ్లలేదు? అదే విషయాన్ని థియేటర్ యాజమాన్యం ద్వారా చెప్పించినా, స్వయంగా ఏసీపీ వచ్చి చెప్పినా మీరు ఎందుకు పట్టించుకోలేదు? మీ వల్ల జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ నిండు ప్రాణాలు కోల్పోవడంతోపాటు ఆమె కుమారుడు అపస్మారక స్థితిలోకి వెళ్లిన విషయం మీకు ఎప్పుడు తెలిసింది? ఎలాంటి అనుమతులూ లేకుండా బౌన్సర్లను, ప్రైవేట్ సెక్యూరిటీని థియేటర్ వద్దకు ఎలా తీసుకొస్తారు? మీతో పాటు.. మీ కోసం వచ్చి ప్రైవేట్ సెక్యూరిటీ, బౌన్సర్ల అత్యుత్సాహం వల్ల, థియేటర్‌లో తొక్కిసలాటకు జరుగుతుంటే మీరు ఎందుకు స్పందించలేదు?" అంటూ డీసీపీ ప్రశ్నలు సంధించారు. రేవతి చనిపోయిన విషయం తనకు ఆరోజు తెలియదని, ఇంటికి వెళ్లిన తర్వాత తన ఫోన్ బయటపెట్టి, ఉదయం వరకూ లేపవద్దని చెప్పి తాను పడుకున్నానని, బన్నీవాసకు ఆ రాత్రే ఈ విషయం తెలిసిందని, మర్నాడు ఉదయం అతని ద్వారా తమకూ తెలిసిందని అర్జున్ పోలీసులకు వివరించినట్లు తెలుస్తోంది. విచారణ సందర్భంగా పోలీసులు ఒక్కొక్క ప్రశ్నా వేస్తూ.. దానికి అల్లు అర్జున్ చెప్పిన జవాబు విని, సంబంధిత వీడియోను ఆయనకు చూపించినట్టు సమాచారం. ఉదాహరణకు.. "పోలీసు అధికారులు థియేటర్‌లో ఉన్న మీ వద్దకు రాలేదని అన్నారుగా?" అనే ప్రశ్నకు.. రాలేదని బన్నీ సమాధానమివ్వగా, 'అయితే ఇదిగో ఈ వీడియో చూడండి' అంటూ పోలీసు ఉన్నతాధికారులు థియేటర్ లోపలికి వస్తున్న వీడియోను ఆయనకు చూపించినట్టు సమాచారం. ఈ క్రమంలోనే.. అల్లు అర్జున్ థియేటర్‌కు రావడానికి ముందు నుంచీ బౌన్సర్లు వ్యవహరించిన తీరును, ఆయన గేట్లు మూసివేయాలని బౌన్సర్లకు చెప్పిన దృశ్యాలను పోలీసులు చూపించినప్పుడు.. తన వల్ల తప్పు జరిగిందని ఆయన అంగీకరించినట్లు తెలుస్తోంది. థియేటర్ నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా కారు టాప్ నుంచి ఆయన అభిమానులకు అభివాదం చేసిన వీడియోలు, ట్రాఫిక్ జామ్ వీడియోలనూ పోలీసులు చూపించారు. అలాగే.. ఇటీవల పెట్టిన ప్రెస్ కాన్ఫరెన్స్ గురించి ప్రశ్నించినప్పుడు.. తనని తాను డిఫెండ్ చే సుకోవడానికి, తన న్యాయవాదుల బృందం ఇచ్చిన సూచనలమేరకే తాను మాట్లాడానని ఆయన వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది. పోలీసులు తన విషయంలో మీడియాకు అవాస్తవాలు చెప్పారని కూడా ఆయన అన్నట్లు సమాచారం.

# త్వరలో రూ.400 కోట్లు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

హితవు పలికారు. రూ.10 లక్షలలోపు పెండింగ్‌లో ఉన్న ప్రజాప్రతినిధుల బిల్లులు దాదాపు రూ.400 కోట్లు ఉంటాయని అంచనా వేశామని, వాటిని త్వరలోనే విడుదల చేస్తామని మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో భట్టి చెప్పారు. సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు వంటి ప్రజాప్రతినిధులు చేసిన అభివృద్ధి కార్యక్రమాల పెండింగ్ బిల్లులు గత సంవత్సరం డిసెంబర్ 7 నాటికి ఉన్న బకాయిలు రూ.1,300 కోట్లు అని వెల్లడించారు. సర్పంచులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పడుతున్న ఇబ్బందులను సీఎం రేవంత్‌రెడ్డి, తాను గమనించి రూ.10 లక్షల లోపు ఉన్న బకాయిలను త్వరలోనే విడుదల చేయాలన్న నిర్ణయానికి వచ్చినట్లు చెప్పారు. ప్రజా ప్రతినిధుల ఇబ్బందులకు కారణమైన బీఆర్ఎస్ నేతలు పెండింగ్ బిల్లుల కోసం ధర్నాలు చేస్తామని ప్రకటించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు.

**పంట పొలాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లు**

ప్రధాన మంత్రి కిసాన్ ఊర్జా సురక్షా ఏవం ఉత్థాన్ మహాభియాన్ పథకం కింద రాష్ట్రంలో రైతుల పంట పొలాల్లో సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేశామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. 0.5%–% 2 మెగావాట్ల సామర్థ్యం గల సౌర విద్యుత్ ప్లాంట్లను ఎండిపోయిన, పాడుబడిన వ్యవసాయ భూముల్లో రైతులతో ఏర్పాటు చేయిస్తామన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసే విద్యుత్‌కు రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లు యూనిట్‌కు రూ.3.13 చొప్పున ధర చెల్లిస్తాయన్నారు. రైతులు, రైతు బృందాలు, సహకార సొసైటీలు, పంచాయతీలు, రైతు సంఘాలు, నీటి వినియోగ సంఘాలు ఈ పథకం కింద అర్హులన్నారు.

# వేగంగా దూసుకొచ్చి.. బైకుని ఢీకొట్టి..

గచ్చిబౌలి: ఓ యువకుడి నిర్లక్ష్యపు డ్రైవింగ్..మితిమీరిన వేగం కారణంగా బీటెక్? విద్యార్థిని దుర్మరణం పాలైంది. మరో యువకుడు తీవ్రగాయాలతో ఆస్పత్రి పాలయ్యాడు. రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ సీహెచ్.వెంకన్న తెలిపిన ప్రకారం..కామారెడ్డి జిల్లా దోమకొండకు చెందిన నర్సయ్య, పూజ దంపతుల రెండో కుమార్తె ఐరేని శివాని(21) గండిపేట్‌లోని సీబీఐటీలో బీటెక్ 4వ సంవత్సరం చదువుతోంది. గండిపేట్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటోంది. నిజాంసాగర్‌లోని నవోదయ స్కూల్ 10వ తరగతి విద్యార్థుల పూర్వ సమ్మేళనం కోసం ఈ నెల 22న ఉదయం 4.30 గంటలకు హాస్టల్ నుంచి బయలుదేరింది. తిరిగి రాత్రి 12 గంటలకు కూకట్‌పల్లిలో బస్సు దిగి హాస్టల్‌కు వెళ్లేందుకు తన స్నేహితుడైన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ వెంకట్‌రెడ్డిని పిలిచింది. ఇద్దరు కలిసి డిన్నర్ చేసి హాస్టల్‌కు బయలుదేరారు. రాత్రి 1.30 గంటల సమయంలో నానక్‌రాంగూడ రోటరీ నుంచి నార్సింగ్ సర్వీస్ రోడ్డులో బైకుపై వెళ్తున్నారు. అదే సమయంలో వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన స్కోడా కారు వీరి బైక్‌ను ఢీ కొట్టింది.

# సంక్రాంతికి 'సహకార' పోస్టుల భర్తీ!

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం 6,900 మందికి అవకాశం లభించనుంది. వీటిలో ప్రత్యేకించి రిజర్వేషన్లు లేకపోయినా స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సామాజిక న్యాయం పాటించాలని సర్కారు సూచించింది. ఎమ్మెల్యేలు ఇచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి ఖరారు చేసే బాధ్యతను ఇన్‌చార్జి మంత్రులకు అప్పగించారు. సంక్రాంతి నాటికి ఈ పదవులు భర్తీ చేయాలన్న యోచనలో ఉన్నారు. రెండోదశలో జిల్లా సహకార బ్యాంకులు, జిల్లా మార్కెటింగ్ సంస్థలకు కూడా ముగ్గురు సభ్యుల పాలక వర్గాలను నియమిస్తారు. తర్వాత రాష్ట్ర సహకార బ్యాంకు పాలక మండలిని ఖరారు చేసి నామినేట్ చేస్తారు. జిల్లా స్థాయి పదవులు ఆశిస్తున్న నేతలు ఇప్పటికే తమ ప్రయత్నాలు మొదలుపెట్టారు. సహకార సంస్థల్లో వ్యవసాయేతర సంఘాల పదవులు కూడా భర్తీచేసే యోచనలో ప్రభుత్వం ఉంది. వందల సంఖ్యలో మత్స్యకార సొసైటీలకు కూడా నామినేటెడ్ పాలక వర్గాలు నియమించే కసరత్తును సహకార శాఖ చేపట్టింది. వీటినీ జనవరిలోనే భర్తీ చేసే అవకాశం ఉంది. గొర్రెల పెంపకందారుల సొసైటీల పాలక వర్గాల నియామకంపైనా ప్రతిపాదనలు స్వీకరిస్తున్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలక వర్గాల నియామక కసరత్తు ప్రభుత్వ స్థాయిలో జరుగుతోంది. వీటికి ఎన్నికలు ఉండవు. రెండేళ్ల కాల పరిమితితో నామినేటెడ్ పాలక వర్గాలను నియమిస్తారు. రాష్ట్రంలో 222 మార్కెట్ కమిటీలు ఉన్నాయి. ఒక్కో కమిటీలో చైర్మన్‌తో కలిపి 15 మంది సభ్యులను నియమిస్తారు. ఈ కమిటీల చైర్మన్ పదవుల్లో సగం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు రిజర్వు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రొటేషన్‌లో భాగంగా రెండేళ్ల తర్వాత ఇప్పుడు రిజర్వేషన్‌లో ఉన్న చైర్మన్ పదవులు జనరల్ అవుతాయి. ఇప్పుడు జనరల్‌లో ఉన్నవి రిజర్వేషన్‌లోకి వస్తాయి.




## విజయవాడ కోర్టుకు తెలంగాణ,ఏపీ ప్రజాప్రతినిధులు



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రజాప్రతినిధులు మంగళవారం విజయవాడ కోర్టుకు హాజరయ్యారు. 2007లో ఓబులాపురం మైనింగ్ పరిశీలనకు వెళ్లిన 21 మంది నేతలపై కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి విజయవాడ ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్యం కోర్టుకు నేతలు ఈరోజు హాజరయ్యారు. మొత్తం 21 మందిపై కేసు నమోదు అవగా.. వీరిలో ముగ్గురు మరణించారు. మిగిలిన వారిని తప్పనిసరిగా కోర్టుకు హాజరు కావాలంటూ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. దీంతో న్యాయమూర్తి ఆదేశాల మేరకు మంత్రి అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి, దేవినేని ఉమా, నిమ్మకాయల చినరాజప్ప, ఎర్రబెల్లి దయాకర్, అమర్నాథ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు బాబు రాజేంద్రప్రసాద్, కోళ్ల లలిత కుమారి, పొలం నాగరాజు, చిన్నబాబు రమేష్, గురుమూర్తి కోర్టుకు హాజరయ్యారు. మరోవైపు విజయవాడ కోర్టు ఆవరణలో ఆంధ్ర తెలంగాణ నేతల కలయికతో సందడి నెలకొంది. ఒకప్పుడు అంతా తెలుగుదేశంలో ఉండి వేరే పార్టీలు మారిన తెలంగాణ నేతలు.. పాత మిత్రులతో ఆత్మీయ సంభాషణ జరిపారు.

# సైబరాబాద్‌లో ల్యాండ్ కేసులు ఎక్కువ

## తమ పరిధి మేరకు సమస్యలు పరిష్కరించాం

## సైబర్ క్రైమ్‌పై ఎక్కువ దృష్టి సారించాం

## వార్షిక నివేదికను వెల్లడించిన సైబరాబాద్ సిపి మహంతి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సైబరాబాద్‌లో ల్యాండ్ కేసులు ఎక్కువగా ఉంటాయని.. తమ లిమిట్‌ను బట్టి పరిష్కరించామని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి అన్నారు. ఈ సంవత్సరం సైబర్ క్రైమ్, ఎకనామిక్ అఫెన్స్ వింగ్ పై ఎక్కువ దృష్టి పెట్టామని తెలిపారు. వచ్చే సంవత్సరం నుంచి పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ప్రతి ఫిర్యాదుపైన కేసు నమోదు చేస్తామని సీపీ తెలిపారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో నేరాలపై వార్షిక నివేదిక- 2024ను సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. మంగళవారం మీడియాతో సీపీ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం మొత్తం 37 వేల 600 కేసులు నమోదు చేశామని తెలిపారు. సైబర్ క్రైమ్ 32 శాతం పెరిగిందన్నారు. సైబర్ క్రైమ్‌లో 11914 కేసులకు గాను రూ.70 కోట్ల అమౌంట్ రికవరీ అయ్యిందన్నారు. డిజిటల్ క్రైమ్ కూడా బాగా పెరిగిందన్నారు. 8 వేల మొబైల్స్ రికవరీ చేసి బాధితులకు ఇచ్చామని తెలిపారు. అలాగే నార్కోటిక్ కేసులు కూడా పెరిగాయన్నారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ 421 కేసుల్లో 24 కోట్ల 92 లక్షల విలువ చేసే మత్తుపదార్థాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ ఎన్‌డీపీఎస్ కేసుల్లో 954 మందిని అరెస్ట్ చేశామన్నారు. 805 రోడ్డు ప్రమాదాలలో 842 మంది మృతి చెందారని తెలిపారు. చలాన్స్‌లో సైబరాబాద్ కమిషనరేట్ రికార్డ్ కొట్టింది. చలాన్స్ ద్వారా 111 కోట్ల 81లక్షల 71వేల 245 రూపాయలు వసూలు చేసినట్లు సీపీ వెల్లడించారు. ఎకనామిక్ కు సంబంధించి 90 కేసులలో 5 కోట్ల, 29 లక్షల ప్రాపర్టీ అటాచ్ చేశామని తెలిపారు. 541 షీ టీం కేసులు నమోదు అయ్యాయన్నారు. సైబర్ క్రైమ్‌కు సంబంధించి జనవరి నుంచి లక్ష యాభై వేల వరకు లోకల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వొచ్చన్నారు. లక్షా యాభై దాటితేనే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. బీఎన్ఎస్ యాక్ట్ ఫస్ట్ ఎఫ్ఐఆర్ రాజేంద్రనగర్‌లో నమోదు



అయ్యిందన్నారు. బీఎన్ఎస్ యాక్ట్ వచ్చాక మొత్తం 14 వేల 250 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక దృష్టి పెట్టామని, కొన్ని బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి ట్రాఫిక్‌ను కంట్రోల్ చేస్తున్నామన్నారు. ఈవెంట్స్ పర్మిషన్ కోసం పర్మిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్ తీసుకొచ్చామని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు.



## శ్యామ్ బెనగల్ మృతికి కేసీఆర్ సంతాపం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** భారతీయ సినిమా దర్శక దిగ్గజం, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పద్మ భూషణ్ శ్యామ్ బెనగల్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. విస్మరించబడిన మనుషుల సామాజిక నేపథ్యాలకు సినీమా రంగంలో సమాంతర స్థానం కల్పించి, సామాన్యుల జీవన ఇతివృత్తాలకు వెండితెర గౌరవం కల్పించిన గొప్ప దర్శకుడని, భరత మాత కన్న తెలంగాణ ముద్దు బిడ్డ శ్యామ్ బెనగల్ (బెనగల్ల శ్యామ్ సుందర్ రావు) అని కొనియాడారు. ఇటు తెలంగాణ జీవన నేపథ్యాన్ని, అటు దేశీయ సామాజిక సంస్కృతిక వైవిధ్యాన్ని ఇరుసుగా చేసుకుని, ఆలోచింప చేసేవిధంగా దృశ్యమానం చేస్తూ, డాక్యుమెంటరీలు సినిమాల రూపంలో వారందించిన సేవలను ఈ సందర్భంగా కేసీఆర్ స్మరించుకున్నారు. హైదరాబాద్ గడ్డ మీద పుట్టిన బిడ్డగా చలన చిత్ర రంగంలో తన కృషితో ప్రతిష్టాత్మక అవార్డులు సాధించి, భారతీయ సినిమాకు వన్నె తెచ్చిన శ్యామ్ బెనెగల్ తెలంగాణకు గర్వకారణం అని అన్నారు. దర్శక దిగ్గజం శ్యామ్ బెనెగల్ సోమవారం కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న 90 సంవత్సరాల శ్యామ్ బెనెగల్ సోమవారం సాయంత్రం ముంబైలోని వోడ్‌హార్డ్ దవాఖానలో తుది శ్వాస విడిచినట్టు ఆయన కుమార్తె పియా బెనెగల్ ధ్రువీకరించారు. ఆయనకు భార్య నీనా బెనెగల్, కుమార్తె ఉన్నారు. అంకుర్, భూమిక, జునూన్, కలియుగ్, ఆరోహన్, త్రికాల్, సుస్మాన్, అంతర్‌నాద్, మండి, మంథన్ తదితర అనేక అవార్డు చిత్రాలకు శ్యామ్ బెనెగల్ దర్శకత్వం వహించారు. 1978లో వాణిశ్రీ, అనంతనాగ్‌లతో ఆయన తీసిన ఏకైక తెలుగు చిత్రం అనుగ్రహం 1979 బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శనకు నోచుకుని విమర్శకుల ప్రశంసలు అందుకుంది. డిసెంబర్ 14న ఆయన మిత్రులు, కుటుంబ సభ్యులతో కలసి తన 90వ పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. 1976లో పద్మశ్రీ అవార్డు, 1991లో పద్మ భూషణ్ అవార్డుతో భారత ప్రభుత్వం ఆయనను గౌరవించింది. ఆయన దర్శకత్వం వహించిన విజయవంతమైన చిత్రాలలో మంథన్, జుబేదా, సర్దారీ బేగం కూడా ఉన్నాయి. జవహర్‌లాల్ నెహ్రూ రచించిన డిస్కవరీ ఆఫ్ ఇండియా ఆధారంగా దూరదర్శన్ కోసం ఆయన రూపొందించిన భారత్ ఏక్ ఖోజ్ డాక్యుమెంటరీ దేశవ్యాప్తంగా ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.

## ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ సవాలక్ష కొర్రీలు : మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ధాన్యం కొనుగోళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ సవాలక్ష కొర్రీలు పెట్టి కొనుగోళ్లు చేస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. విషయంలో కొన్నది కాకరకాయ.. కొసిరింది గుమ్మడికాయ అన్నట్లు కాంగ్రెస్ సర్కార్ తీరు ఉన్నదని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయితే ప్రభుత్వం కొన్నది 46 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమేనని విమర్శించారు. రైతుభరోసా కింద ఎకరాకు ఏడాదికి రూ.15 వేల కోట్లకుగాను గత వానాకాలం, యాసంగి కలిపి ఎగ్గొట్టింది రూ.26 వేల కోట్లని చెప్పారు. క్వింటాలుకు రూ.500 బోనస్ అని రైతులలో ఆశలు రేపి దొడ్డ వడ్లకు.. తెడ్డు చూపి, సన్న వడ్లకు సవాలక్ష కొర్రీలు పెట్టి విదిలించింది కేవలం రూ.530 కోట్లని మండిపడ్డారు. అసలు రైతుకే భరోసా లేదని, ఇక కౌలు రైతులు, రైతుకూలీల ఊసెక్కడిదని ధ్వజమెత్తారు. కల్లాల వద్దకే కొనుగోళ్లతో కేసీఆర్ ప్రభుత్వంలో రైతుకు భరోసా కల్పించామన్నారు. కల్లోల కాంగ్రెస్ పాలనలో ధాన్యం కొనుగోళ్లు లేక రైతన్నలు నిత్యం ఆందోళనలు చేస్తున్నారని విమర్శించారు. జాగో తెలంగాణ జాగో అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## అసలురైతులకే రైతుభరోసా వర్తింపు

### పంటలు వేసిన వారి ఆధారంగా చెల్లింపులు

### మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు



**ములుగు, (క్రైమ్ మిర్రర్):** అసలుసిసలు రైతులకే పథకం అంటూ..రైతు భరోసా స్కీమ్‌పై మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా కాకుండా పంట వేసే రైతులకే రైతు భరోసా పథకం వర్తింపజేస్తామని తెలిపారు. 2024, డిసెంబర్ 24న ఏటూరు నాగారం, కన్నాయిగూడెం మండలాల్లో పర్యటించిన సీతక్క.. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలకుల తప్పిదాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతును రాజును చేయడమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.21వేల కోట్లు పంట రుణమాఫీ చేశామని గర్వంగా చెప్పారు. పెండింగ్ రుణమాఫీ జాబితాను పరిశీలిస్తున్నారు. పంట పెట్టుబడి సాయం కింది ఏడాదికి ఎకరాకు రూ.15 వేల ఆర్థిక సహాయం చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతు బంధు స్కీమ్ స్థానంలో రైతు భరోసా అమలు చేయనున్నారు. రైతు బంధు నిధులు దుబారా అయ్యాయని గుర్తించిన రేవంత్ సర్కార్.. రైతు భరోసా స్కీమ్ విధివిధానాల రూపకల్పన కోసం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. కేబినెట్ నివేదిక సమర్పించిన అనంతరం.. సంక్రాంతి నుండి ఈ స్కీమ్ అమలు చేస్తామని ప్రభుత్వం తెలిపింది. బీఆర్ఎస్ మాదిరిగా ప్రతి వ్యవసాయ భూమికి స్కీమ్ వర్తింపజేయకుండా సీలింగ్ పెట్టి కేవలం పంట వేసే రైతులకు రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే మంత్రి సీతక్క పై విధంగా కామెంట్స్ చేశారు.



## పారదర్శకంగా ఉద్యోగనియామకాలు

### రోజ్‌గార్ మేళాలో నియామకపత్రాలు

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,డిసెంబర్23(ఆర్ఎన్ఎ): అభ్యర్థుల ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు కల్పిస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. చాంద్రాయణగుట్ట సీఆర్పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లో రోజ్‌గార్ మేళా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 526 మందికి ఆయన నియామక పత్రాలు అందజేశారు. దేశ వ్యాప్తంగా 71 వేల మందికి నేడు నియామక పత్రాలు అందజేస్తున్నట్లు చెప్పారు. పూర్తి పారదర్శక విధానంలో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దళారుల మాట విని మోసపోవద్దని ఉద్యోగార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 10 రోజ్ గార్ మేళాలు పూర్తి అయ్యాయని, ఇది 11 వ మేళా అని ఆయన అన్నారు. ఈ రోజుతో కలుపుకొని సుమారుగా పది లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నా. ప్రతి నెల ఉద్యోగ నియామకాలు జరగాలి, ఖాళీలు ఉండొద్దు అని ప్రధాని ఆదేశాలు ఇచ్చారన్నారు. అందుకే రెగ్యులర్ గా నియామకాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. గతంలో ఉద్యోగ నియామకాల్లో అవినీతి జరిగేది.. ఇప్పుడు పూర్తిగా పారదర్శకంగా నియామకాలు జరుగుతున్నాయని, నా మంత్రిత్వ శాఖలో మొత్తం రెగ్యులర్ కాంట్రాక్టు ఇతర కలిపి 8 లక్షల ఉద్యోగులు ఉంటారు? ఖాళీలను వెంటనే భర్తీ చేస్తున్నామన్నారు. కరోనాతో ఎన్నో దేశాలు ఆర్థికంగా అతలాకుతలం అయ్యాయని, మన దేశంలో తయారు అవుతున్న మొబైల్ ఫోన్‌లను అభివృద్ధి చెందిన దేశాలకు ఎగుమతి అవుతున్నాయని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. మన దేశంలో 5జి సేవలు అందుతున్నాయి? చాలా దేశాల్లో 5జి లేదని ఆయన అన్నారు. అతి తక్కువ ఛార్జ్ తో నెట్ సేవలు అందిస్తున్న దేశం మన దేశం అని, దేశం లో ఙఖఎ/డిజిటల్ ట్రాన్సాక్షన్స్ పెరిగాయన్నారు. డిఫెన్స్ పరికరాలు ఎగుమతి చేస్తున్నామన్నారు. మన దేశ యువత అతి తొందరలోనే ప్రపంచాన్ని శాసిస్తుందన్నారు కిషన్ రెడ్డి. మన తల్లి దండ్రులను, మన గ్రామాన్ని, మన

# చెరువుల పూర్వ పరిస్థితిపై పరిశీలన

### శాటిలైట్ చిత్రాల్లో వివరాల సేకరణ

### త్వరలో అందుబాటులోకి ఎఫ్‌టిఎల్ వివరాలు

### హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైడ్రా ఏర్పాటు తర్వాత ప్రజల్లో చైతన్యం పెరిగిందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. శాటిలైట్ ఛాయాచిత్రాలను కూడా సేకరిస్తున్నారు. గతంలో తీసిన చిత్రాల్లో ఉన్న చెరువుల ఆనవాళ్లను పరిశీలించారు. నేరుగా ఆయన అధికారులతో చర్చించారు. ఇదే క్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తోనిర్వహించిన ఫోన్-ఇన్ కార్యక్రమంలో ఆయన ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధికి సంబంధించిన వివరాలను త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. గూగుల్ మ్యాప్స్ ద్వారా బఫర్‌జోన్ల వివరాలు తెలుసుకునే విధంగా అవకాశం కల్పిస్తామన్నారు. 'హైడ్రా ఏర్పాటుకు ముందు ఇచ్చిన అనుమతులు చెల్లుతాయి. ఏర్పాటు తర్వాత జరుగుతున్న అక్రమ నిర్మాణాలను మాత్రమే కూల్చుతాం. కాలనీ సంఘాలు చేస్తున్న ఫిర్యాదులకు తొలి ప్రాధాన్యత ఇస్తాం. ఎఫ్‌టీఎల్‌లో ప్రజలు నివాసం ఉంటున్న భవనాలు కూల్చం. ప్రజలు నివాసం ఉంటున్న ఎలాంటి భవనాలు కూల్చబోం. అక్రమ నిర్మాణాలపైనే హైడ్రా చర్యలుంటాయన్నారు. అనధికార నిర్మాణాలు ఎప్పటికైనా ప్రమాదమే. సూరత్‌లో 45 ఏళ్ల తర్వాత కూడా అక్రమ నిర్మాణాలు కూల్చారు. అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై సుప్రీంకోర్టు తీర్పులు కూడా ఉన్నాయి.



ఇప్పటి వరకు 27 చోట్ల కూల్చివేతలు చేపట్టాం. ఇప్పుడు స్థలాలు కొనేవారు అన్నీ చెక్ చేసుకుంటున్నారు. కూలగొట్టడం ఒక్కటే హైడ్రా పనికాదు. 12 చెరువుల పునరుద్ధరణ చేపడుతున్నాం. పార్కుల కబ్జాలపై వేలాది ఫిర్యాదులు వస్తున్నాయి. ఇప్పటికే ఎన్నో పార్కులు కాపాడాం. ఓఆర్ఆర్ లోపలే హైడ్రా పరిధి ఉంది. జీఎస్ఐ, ఎన్ఆర్ఎస్‌సీ సహకారం కూడా తీసుకుంటున్నాం. చెరువులకు సంబంధించిన వివరాలు త్వరలో అందుబాటులోకి తెస్తాం అని రంగనాథ్ వెల్లడించారు.

## ఎడిటోరియల్



# సామాన్యుడి నుంచి అసామాన్య దర్శకుడిగా ఎదుగుదల

## చిత్రసీమలో బెనగల్‌ది ప్రత్యేక పేజీ

**శ్యా**మ్ బెనగ్ తెలుగు వాడన్న సంగతి చాలాయందికి తెలియదు. ఆయన ఓ బెంగాలీ దర్శకుడని అంతా నమ్ముతున్నారు. నిజానికి ఆయన పుట్టింది హైదరాబాద్‌లోనే . అయితే తన సినిమాల ద్వారా అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించడం మనకు గర్వకారణం. ఎన్నో ఉదాత్త సినిమాలు నిర్మించిన శ్యామ్ తన చరిత్రను చిత్రసీమలో లిఖించుకున్నారు. ఆయన సినిమాల్లో హంగులు ఆర్భాటాలు, భారీ తారాగణాలు, భారీ సెట్లు కనిపించవు. బలమైన కథలు మాత్రమే కనిపిస్తాయి. ఆయన సినిమాల్లోని మహిళా పాత్రలు శక్తిమంతంగా ఉంటాయి. శాస్త్రీయ దృక్పథం, హేతుబద్ధత ఆయన నమ్మిన జీవిత సూత్రాలు. అందుకు తగ్గట్టుగానే ఆయన సినిమాలు రూపొందాయి. తెలంగాణ ఆత్మను వెండితెరపై అద్భుతంగా ఆవిష్కరించిన దర్శకుడు ఆయన. రెగ్యులర్ కమర్షియల్ చిత్రాల జోలికి పోకుండా సామాజిక సమస్యలు, ఆర్థిక అసమానతలను చర్చిస్తూ శ్యామ్ తీసిన చిత్రాలు ఓ వర్గం ప్రేక్షకులను విపరీతంగా ఆకర్షించాయి. ఆయన రూపొందించిన 'అంకుర్', 'నిషాంత్', 'సుస్మన్, 'మండి', 'వెల్ డన్ అబ్బా' చిత్రాల నేపథ్యం తెలంగాణ కావడం విశేషం. పేరున్న నటీనటుల జోలికి పోకుండా కొత్త తారలకు అవకాశాలు ఇస్తూ సినిమాలు రూపొందించారు శ్యామ్ బెనగల్. స్మితా పాటిల్, షబానా అజ్మీ, నసీరుద్దిన్ షా, ఓం పురి వంటి తారలు శ్యామ్ బెనగల్ చిత్రాలతోనే గుర్తింపు తెచ్చుకున్నారు. అవార్డులు పొందారు. సినిమా టికెట్లుమూస ధోరణికి భిన్నంగా అడుగులేసిన దర్శకుడు తాను నమ్మిన యథార్థ, వ్యథార్థ కథల్ని రాజీ పడకుండా తెరపైకి తీసుకొచ్చిన ఘటికుడు... శ్యామ్ బెనెగల్. తన కథల్లోని పాత్రలకి తగ్గ నటులు దొరకడానికి ఒకొక్కసారి నెలలు పడతాయి.. తాను అనుకున్నట్టుగా సినిమాని తెరపైకి తీసుకొచ్చే క్రమంలో ఏళ్లు గడిచిపోతుంటాయి... అయినా సరే వెనక్కి తగ్గకుండా తన ఊహల్లోని సినిమాని అచ్చంగా తెరపైకి తీసుకొచ్చి ప్రేక్షకుల నీరాజనాలు అందుకున్నారు... శ్యామ్ బెనెగల్. హైదరాబాద్ తిరుమలగిరిలోని తన ఇంటి దగ్గరి గారిసన్ థియేటర్... అక్కడ వారానికి మూడు చొప్పున చూసిన పలు భాషల సినిమాలు... ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫరైన తన తండ్రి కెమెరాతో చేసిన ప్రయోగాలే ఆయనకి దర్శకత్వంలో తొలి గురువు స్కూల్‌కి వెళ్లినా సినిమానే... కళాశాలలోనూ సినిమా ఊసులే... ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఎం.ఎ పూర్తి చేశాక ఆయన తన కలల కోసం ముంబయి పయనమయ్యారు... చదువుకునే వయసులోనే కెమెరాతో ప్రయోగాలు చేయడం మొదలుపెట్టిన ఆయన వారానికి మూడు సినిమాలు చూస్తూ దర్శకత్వం కలలు కన్నారు. ఆ అభిరుచితోనే కళాశాలలో స్నేహితులతో కలిసి ఫిలిం సొసైటీని స్థాపించారు. ఎంఏ పూర్తి చేశాక తన బంధువైన గురుదత్ స్ఫూర్తితో దర్శకుడు కావాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముంబయి వెళ్లారు. వాణిజ్య ప్రకటనలు రూపొందిస్తూనే... అంధకారంలో అలమటిస్తున్న అభాగ్య బాల కార్మికుల దైన్యస్థితి నేపథ్యంలో 'ఏ చైల్డ్ ఆఫ్ ది స్ట్రీట్' డాక్యుమెంటరీని రూపొందించారు. తన కెరీర్‌కి అదొక మలుపు. ఆ తర్వాత తన అసలైన గమ్యాన్ని అందుకోవాలని 'అంకుర్' స్క్రిప్ట్ తయారు చేసుకున్నారు. ఈ కథని సగటు సినిమాల్లా చెప్పాలనుకునుంటే దర్శకుడిగా శ్యామ్ బెనెగల్ కల ఎప్పుడో నెరవేరేది. వాస్తవిక చిత్రాల ఔన్నత్యాన్ని గుర్తించిన ఆయన పడికట్టు సూత్రాలకి భిన్నంగా అడుగులేశారు. తాను పుట్టి పెరిగిన వాతావరణం, నిజాం కాలం నాటి పల్లె పట్టు జనజీవితం నేపథ్యంగా, దక్కనీ ఉర్దూ సంభాషణలతో వాస్తవాన్ని ప్రతిబింబించేలా 'అంకుర్'ని రూపొందించారు. 1974లో 'అంకుర్' విడుదలైంది. కొత్తతరం సినిమాగా ప్రేక్షకులకు చేరువైంది. ఆర్థిక విజయంతోపాటు, జాతీయ, అంతర్జాతీయ పురస్కారాల్ని కైవసం చేసుకొంది. తన ఊహల్లోని పాత్రలకు అచ్చంగా సరిపడే నటీనటుల్ని ఎంపిక చేయడంలో రాజీపడని దర్శకుడు శ్యామ్ బెనెగల్. నసీరుద్దీన్ షా, సాధు మెహర్, ఓంపురి, అమ్రిష్ పురి, అనంత్‌నాగ్, గిరీశ్ కర్నాడ్, షబానా అజ్మీ, స్మితాపాటిల్, ప్రియా తెందూల్కర్, వాణిశ్రీ (అనుగ్రహం), పల్లవిజోషి, సులభాదేశ్ పాండే తదితర నటులు శ్యామ్ బెనెగల్ ఊహల్లోని పాత్రల్లో ఒదిగిపోయారు. ఆయన తొలినాటి చిత్రాల్లో ఒక కొత్తదనాన్నీ, వైవిధ్యాన్ని, విభిన్నమైన కథాగమనాన్నీ చూపించడంలో నటీనటుల ఎంపిక ఎంతో దోహదం చేసింది. 'అంకుర్'లో కీలకమైన లక్ష్మి పాత్ర కోసం శ్యామ్ ఎందరినో పరిశీలించారు. ఎవరూ నచ్చలేదు. కారణం పాత్రలో ఒదిగే రూపురేఖలతో పాటు సంభాషణలు దక్కనీ ఉర్దూను మాట్లాడగలిగే నటి లభించకపోవడమే! ఆ సమయంలో ప్రముఖ కవి కైఫీ అజ్మీ కుమార్తె షబానా అజ్మీ పేరును ఎవరో సూచించారు. అలా ఆమెని ఎంపిక చేసుకుని పలు చిత్రాల్లో అవకాశాలు ఇచ్చారు. 'నిశాంత్'లోని రుక్మిణి పాత్రకోసం దూరదర్శన్లో మరాఠీ వార్తలు చదివే స్మితా పాటిల్‌ని ఎంపిక చేసి ఆమెని ఒప్పించారు. స్మితాపాటిల్ సినిమా జీవితానికి బాటలు వేశారు.

# బిజెపిని ముంచనున్న జిఎస్టీ బాదుడు!




**పా**ర్లమెంట్ శీతాకాల సమావేశాలు ఎప్పుడూ ..ఎలాంటి చర్చా జరగకుండా ముగుస్తున్నాయి. ఇటీవలి సమావేశాలు కూడా అలాగే ముగిశాయి. ఇందులో అధికార పక్షానికి ఎంత బాధ్యత ఉందో, విపక్షానికి కూడా అంతే బాధ్యత ఉంది. అంబేద్కర్‌కు అవమానం అంటూ కాలయాపన చేసి సమావేశాలను ముగించారు. ఇకపోతే అధికార పక్షాన్ని నిలదీసే క్రమంలో విపక్షాలు ప్రజాసమస్యలను పూర్తిగా విస్మరించాయి. తమ ధోరణిలోనే పోరాటాలు సాగిస్తున్నాయి. ఇందులో అధికార పక్షాన్ని ఇరుకున పెట్టామన్న ఆనందం కోసం చేస్తున్నదే తప్ప మరోటి కాదు. పెరుగుతున్న నిరుద్యోగం, ధరలు, జిఎస్టీ వాతలు, రూపాయి పతనం, ద్రవ్యోల్బణం వంటి విషయాల్లో అధికార పక్షాన్ని నిలదీయలేకపోయారు. పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశాలను చర్చించడం లేదు. చర్చించాలన్న ఆసక్తి అధికార, విపక్షాలకు లేకుండా పోయింది. తెలుగు రాష్ట్రాలనే తీసుకుంటే..అల్లు అర్జున్‌పై కేసు గురించి మాట్లాడుతున్న బిజెపి నేతలు ప్రజల సమస్యలపై మాట్లాడడం లేదు. కాంగ్రెస్ పాలనపై విమర్శలుచేస్తున్న బండి సంజయ్, కిషన్ రెడ్డిలు తమ డొల్ల గురించి మాట్లాడడం లేదు. రాష్ట్రానికి ఏదైనా మంచి చేయాలన్న ఆలోచనతో లేరు. మోడీ అధికారంచేపట్టాక గత దశాబ్దకాలంగా ధరలు, పన్నులు, నిరుద్యోగం వంటి అనేక సమస్యలు భారతీయులను అతలాకుతలం చేస్తున్నాయి. మోడీ అధికారం చేపట్టాక ధరలు,జిఎస్టీ, నిరుద్యోగం వంటివన్నీ దాడి చేస్తున్నాయి. అన్నదాతలు ఆగం అవుతున్నా పట్టింపు లేదు. అధికార పక్షం ఎంతగా నిర్లిప్తంగా ఉందో విపక్ష పార్టీలు కూడా అంతే నిర్లిప్తతో ఉన్నాయి. కేవలం అధికారం కోసం పోరాటం తప్ప, ప్రజల కోసం పోరాటం చేసే పార్టీలు కరువయ్యాయి. విపక్షనేత రాహుల్ గాంధీకి దేశ సమస్యలపై పెద్దగా అవగాహన లేదు. దీంతో ఆయన కేవలం పత్రికా ప్రకటనలు, పోజులకే పరిమితం అవుతున్నారు. అందుకే పార్లమెంటులో పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నారు. వీరికి తగిన మార్గనిర్దేశనం చేసేవారు కూడా లేకుండా పోయారు. అందుకే తదుపరి అధికారం లక్ష్యంగా కాంగ్రెస్ తన పోరాట లక్ష్యాలను అమలు చేస్తోంది. కేవలం మోడీని లక్ష్యంగా చేసుకుని మాత్రమే కార్యాచరణ ఉంటోంది. ఇందుకు ప్రతిపక్ష పార్టీల నేతలంతా తానా అంటే తందానా అన్న చందంగా రాజకీయాలు సాగిస్తున్నారు. భారత ప్రజాస్వామ్యానికి పట్టిన చీడగా దీనిని భావించాలి. ప్రతిపక్ష బాధ్యత సక్రమంగా, బలంగా ఉంటే అధికారపక్షాన్ని నిలదీయ వచ్చు. కానీ అలా జరగడం లేదు. ఇటీవల ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలనే తీసుకుంటే విపక్షాల వైఫల్యం స్పష్టంగా కనిపించింది. పార్లమెంటు ఉభయ సభల్లోనూ, ఆవరణలోనూ చోటు చేసుకున్న సంఘటనలు సభ్యసమాజాన్ని విస్తుపోయేలా చేశాయంటే అతిశయోక్తి కాదు. అధికార, విపక్ష సభ్యుల ఆరోపణలు, ప్రత్యారోపణల మధ్య సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలగడమే కాదు, ఈ ఆందోళనలు శ్రుతిమించి పార్లమెంటు ప్రాంగణంలో సభ్యులు ఒకరినొకరు తోసుకోవడం, కొందరు గాయాలపాలు కావడం.. దరిమిలా పోలీసు స్టేషన్లకు వెళ్లి పరస్పరం కేసులు పెట్టుకోవడం చూసాం. వీరంతా మన ప్రతినిధులు అని చెప్పుకోవడానికి మనమంతా సిగ్గుపడాలి. ప్రజలకు మేలైన పాలన అందించేలా పార్లమెంటులో సమస్యలపై చర్చించాల్సిన ఎంపిలంతా ఆందోళనతో సమావేశాల విలువైన సమయాన్ని హరించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను కేంద్ర బిందువుగా చేసుకుని ఎవరికి వారు పైచేయి సాధించాలని పోటీపడ్డారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యసభలో మాట్లాడుతూ అంబేద్కర్ పేరును పదే పదే జపించే బదులు, దేవుడిని తలచుకున్నా ఏడేడు జన్మల స్వర్గప్రాప్తి లభించేదంటూ వ్యాఖ్యానించారు. ఇది అంబేద్కర్‌ను అవమానించడమేనని కాంగ్రెస్ సభ్యులు ఆ మరునాడు సభలో ధ్వజమెత్తారు. ఇందుకు అమిత్ షా క్షమాపణ చెప్పడంతోపాటు, రాజీనామా చేయాలని పట్టుబట్టడంతో గలభా మొదలైంది. అంతటితో ఆగని విపక్ష పార్టీలు దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించాయి. ప్రతిపక్ష సభ్యుల దాడిని అడ్డుకునేందుకు అధికారపక్ష సభ్యులు.. హోం మంత్రి ప్రసంగంలోని కొన్ని పదాలను మాత్రమే తీసుకుని కాంగ్రెస్ దేశాన్ని తప్పుదోవ పట్టిస్తోందంటూ ఎదురుదాడి మొదలుపెట్టడంతో పరిస్థితి వేడెక్కింది. ఇక ఇంతటితో ఇది ఆగడం లేదు. అంబేద్కర్‌కు అవమానమంటూ దేశవ్యాప్త ఆందోళనలకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. వారంపాటు ఉద్యమిస్తామని పేర్కొంది. నిజానికి నిర్మలా సీతారామన్ మరోమారు కొన్ని వస్తువులపై జిఎస్టీ వడ్డించారు. ఇన్సూరెన్స్ పథకాలపై జిఎస్టీ నిర్ణయాన్ని వాయిదా వేశారు. వీటిపై విపక్షాలకు కొంచెం కూడా చురుకు అంటడం లేదు. ఈ జిఎస్టీ వడ్డింపుల కారణంగా ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. జిఎస్టీ బాదుడు ఇక ఆగదన్న రీతిలో నిర్మలా సీతారామన్ నిర్ణయాలు ఉంటున్నాయి. ఈ క్రమంలో మోడీ పతనం దీంతోనే ప్రారంభం అయ్యిందని చెప్పవచ్చు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కొద్దిగా తమ రుచి చూపారు. జిఎస్టీపై చర్చించి ప్రజలపై భారం పడకుండా చూసుకోవాల్సిన మోడీ అలా ఆలోచించడం లేదు. దీనిని బ్రహ్మపదార్థంగా ప్రచారం చేసుకుంటున్నారు. 18శాతం వరకు జిఎస్టీ కారణంగా ప్రజలపై ప్రత్యక్ష భారం పడుతోంది. అంతిమంగా ప్రతి పన్నుకు ప్రజలే బాధితులు. ఇది వ్యాపారులపై భారం పడదన్న ఇంగితం లేని పాలకులు మనకు దాపురించారు. దీనిపై విపక్షాలు పోరాడడం లేదు. ఇన్సూరెన్స్‌లపై జిఎస్టీ బాదుడుపై ప్రస్తావించినా పట్టించుకోవడం లేదు. నిజానికి జిఎస్టీని సమీక్షించకుంటే హనుమంతుడి తోక లంకను తగులబెట్టిన చందాన, బిజెపి సామ్రాజ్యాన్ని జిఎస్టీ తగులబెట్టడం ఖాయం.

(ఆధ్యాత్మిక చింతన)

# దేశవ్యాప్తంగా క్రిస్మస్ శోభ

### పండగలో క్రిస్మస్ ట్రీకి ప్రత్యేకత

### ఒక్కోదేశంలో ఒక్కోలా పండగ నిర్వహణ

క్రిస్మస్ పండుగ రానే వచ్చింది. దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ శోభ కనినిస్తోంది. మిగతా పండుగలకన్నా క్రిస్మస్ కాస్త ప్రత్యేకం. ఎందుకంటే క్రిస్మస్ వేడుకలను కచ్చితంగా ఇలానే జరుపుకోవాలనే నియమాలేమీ ఉండవు. కొన్ని దేశాల్లో క్రిస్మస్‌కు పదిపదిహేను రోజుల ముందు నుంచే వేడుకలు మొదలైతే, కొన్ని దేశాలు పండుగ తర్వాత కూడా అందరిలో ఆ ఆనందాల్ని నింపుతాయి. ఈ పండుగలో ప్రధానంగా కనిపించేది క్రిస్మస్ ట్రీ. ప్రతీ ఇంట్లో క్రిస్మస్ ట్రీని రకరకాలుగా అలంకరించి, దీపాల వెలుగులతో నింపేస్తుంటారు. అయితే క్రిస్మస్ ట్రీ అన్నిచోట్ల ఒకేలా ఉండదు. ఒక్కో దేశంలో ఒక్కో ప్రత్యేకతతో ఉంటుంది. అంతేకాదు, కొన్ని దేశాల్లో ట్రీ తోపాటు క్రిస్మస్ జరుపుకునే విధానం కూడా వేరేగా ఉంటుంది. ఐర్లాండ్‌లో పిల్లలు క్రిస్మస్‌ను వేరే తీరులో జరుపుకుంటారు. ప్రతిరోజూ రాత్రి పడుకోబోయే ముందు తమ పడక గది కిటికీ పక్కన షూ పెట్టి నిద్రపోతారు. మర్నాడు ఆ ప్రదేశంలో వారికి ఒక క్రిస్మస్ గిఫ్ట్ ఉంటుందని నమ్ముతారు. ఆ గిఫ్ట్ సైజు అంతకుముందురోజు పిల్లల ప్రవర్తన బట్టి ఉంటుందట. ఇక్కడ క్రిస్మస్ ట్రీని 'ఉలే లాడ్స్' అనే క్రిస్మస్ తాత ఆకారంలో ఉండే బొమ్మలతో, గుండ్రటి బంతులతో అలంకరిస్తారు. ఇటలీలో శాంటాక్లాజ్ కోసం పిల్లలు ఎదురుచూడరు. దానికి బదులు జనవరి 5న 'లా బెఫానా', 'క్రిస్మస్ విచ్' రాక కోసం ఎదురుచూస్తారు. ఇక్కడ క్రిస్మస్ ట్రీని వాళ్లే తయారు చేసిన చిన్నచిన్న బొమ్మలు, క్రాఫ్ట్‌తో అలంకరిస్తారు. ఇక ఆస్ట్రేలియాలో సముద్రపు గవ్వలు, ఫ్రాన్స్‌లో ఫ్రూట్స్, జర్మనీలో కొవ్వొత్తులు, నెదర్లాండ్స్ బిస్కట్స్ ఇలా ప్రపంచ దేశాలన్నీ క్రిస్మస్‌ను తమ సంప్రదాయాలు, జీవనశైలికి అనుగుణంగా రకరకాలుగా జరుపు కుంటాయి. ఇక్కడ కూడా కూడా క్యాండీ స్టిక్స్, స్టార్స్, చా÷–లకెట్స్, కలర్ రిబ్బన్స్ ఉపయోగించి క్రిస్మస్ ట్రీను రకరకాలుగా అలంకరించుకోవచ్చు. క్రిస్మస్ అమెరికాలో ముఖ్యమైన పండుగ.రెండు వారాల ముందు నుంచే క్రిస్మస్ సందడి ప్రారంభమవుతుంది. అక్కడ క్రిస్మస్ ట్రీ అలంకరణకు ఎంతో ప్రాధాన్య మిస్తారు. వాళ్లు ముఖ్యంగా పాప్ కార్న్?ని క్రిస్మస్ ట్రీ అలంకరణకు వాడతారు. పూలమాల లాగా పాప్ కార్న్‌ని దారానికి అల్లి దానిని క్రిస్మస్ చెట్టుకి చుడతారు.

# ఆ ఒక్క సంఘటనతోనే వెళ్లిపోతారా?

### టాలీవుడ్ తరలిపోతుందంటూ..బ్లాక్‌మెయిల్ ప్రచారాలు



**పు**ష్ప-2 విడుదల, సంధ్య థియేటర్ ఘటన ఇప్పుడు టాలీవుడ్‌ను వణికిస్తోంది. దీంతోకొందరు టాలీవుడ్ ఆంధ్రప్రేదశ్ కు తరలి వెళ్లిపోతుందని గత వారం రోజుల నుంచి విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఇదంతా ఓ పథకం ప్రకారం బ్లాక్‌మెయిల్చేసే ప్రచారంగా చూడాలి.తెలుగు సినీ పరిశ్రమ హైదరాబాద్‌లో పాతుకుపోయిది . మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందాయి. ఇండస్ట్రీ అంటే ఒక్క షూటింగ్ కాదు. ఆ షూటింగ్ కథకు అవసరంగా ఎక్కడైనా జరుగుతుంది. ఏపీలో జరుగుతుంది.. అమెరికాలో కూడా జరుగుతుందని చెబుతున్నారు. ఇంకెక్కడైనా ఫిల్మ్ ఇండస్ట్రీ అభివృద్ధి చెందవచ్చు కానీ ఇక్కడి నుంచి పోయి అక్కడ స్థిరపడుతుందని ఎవరూ అనుకోలేరు. ఏపీలో సినీ ఇండస్ట్రీ డెవలప్ కావాలంటే ఎన్నో మౌలిక సదుపాయాలు ఏర్పాటు కావాల్సి ఉంది. అది ప్రభుత్వం చేతుల్లో లేదు. అవకాశాల్ని బట్టి డెవలప్ కావాలి. అంటే.. ఇండస్ట్రీ హైదరాబాద్ నుంచి కదిలే అవకాశం లేదు.కానీ ఏపీలో అభివృద్ధి చెందవచ్చు. ఆ అభివృద్ధి హైదరాబాద్ లో సినీ ఇండస్ట్రీపై ఎలాంటి ప్రభావం చూపదని అంటున్నారు.

ఒకప్పుడు అరవై రోజుల్లో సినిమా తీసేసేవారు. ఎక్కువగా స్టూడియోల్లో షూటింగులు జరిగిపోయేవి . రాను రాను సినిమాల తీరు మారిపోయింది. ఇప్పుడు స్టూడియోల్లోనూ దాదాపుగా అన్ని సినిమాలుక ప్రత్యేకమైన సెట్లు వేస్తున్నారు. ఔట్ డోర్ షూటింగ్‌లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అయితే ప్రి ప్రొడక్షన్, పోస్ట్ ప్రొడక్షన్ మొత్తం హైదరాబాద్ నుంచే సాగుతుంది. ఇండస్ట్రీ ఓ విలక్షణమైనది . సినిమా రంగానికి చెందిన వారు ఒకరిద్దరికి సమస్యలు వచ్చినప్పుడు ఇలా వ్యాఖ్యానించడం కామనేనని కానీ..ఒక్కరు కూడా కదలరని అంటున్నారు. దీనికి సాక్ష్యం ప్రముఖ నిర్మాత నాగవంశీ వ్యాఖ్యలే. తాను ఏపీకి వెళ్లి ఏం చేస్తానని

నిర్మోహమాటంగా ఆయన ప్రకటించేశారు. సినీ పరిశ్రమను ఏపీలో విస్తరించడానికి తన వంతు సహకారం అందిస్తానని పవన్ కల్యాణ్ ప్రకటించారు. తాజాగా జరుగుతున్న పరిణామాలతో సినిమా ఇండస్ట్రీకి ఏపీ స్వాగతం పలుకుతుందని ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రకటించారు. అంతకు ముందు నుంచే సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇండస్ట్రీ ఏపీకి వెళ్లిపోవాలని సలహాలివ్వడం ప్రారంభించారు. ఈ పరిణామాలతో ఏపీకి ఫిల్మ్ ఇండస్ట్రీ అన్న ప్రచారం ఊపందుకుంది. ఏపీకి ఫిల్మ్ ఇండస్ట్రీ అనే ప్రచారంతో తెలంగాణ ప్రభుత్వ పెద్దలు కూడా తీవ్రంగానే స్పందించారు. తమకు సినీ పరిశ్రమపై ఎందుకు కోపం ఉంటుందని ప్రశ్నించారు. అర్జున్ విషయంలో చట్ట ప్రకారమే చర్యలు తీసుకుంటున్నారని .. సినిమా రంగానికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని చెబుతున్నారు. ఏపీకి సినీ పరిశ్రమ అని ప్రచారం చేయడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఆలా మాట్లాడుతున్న వారిపై ఘాటు విమర్శలు చేశారు. మరో వైపు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి కూడా అదే చెబుతున్నారు. ఇండస్ట్రీ ఎక్కడికి పోదని స్పష్టం చేశారు.

# విద్యలో ఆధ్యాత్మిక శాస్త్రాన్ని తీసురావాలన్న పత్రీజీ

## పిరమిడ్ వ్యాలీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు శ్రేయన్స్ దాగా

**మన ఆలోచనలే వాస్తవ రూపం దాలుస్తాయి : బుద్ధ సీఈవో, క్వాంటమ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చంద్రశేఖర్**

**ధ్యానులను ఆకట్టుకుంటున్న యోగా, వేద పఠనం, సంగీత నాధ ధ్యానం : ధ్యాన ఉస్మానియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఓయూ రాము**

**యాగంలో విజయవంతంగా ట్రూత్ ఫర్ యూత్ కార్యక్రమం**












**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ లోని కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్ లో పత్రీజీ ధ్యాన మహా యాగం కార్యక్రమంలో ప్రతిరోజు నిర్వహిస్తున్న ట్రూత్ ఫర్ యూత్ అనే కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఇందులో సీనియర్ పిరమిడ్ మాస్టర్లు, మోటివేషనల్ స్పీకర్లు పాల్గొని తమ సందేశాల ద్వారా యువతకు అద్భుతమైన ఆత్మజ్ఞానాన్ని అందిస్తున్నారు. పత్రీజీ ధ్యాన మహా యాగం నాలుగో రోజు మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ధ్యాన ఉస్మానియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఓయూ రాము పాల్గొని మాట్లాడారు. బ్రహ్మర్షి పత్రీజీ అత్యంత సులువుగా ఆత్మజ్ఞానాన్ని అతి సామాన్యులకు కూడా అందించిన గొప్ప గురువు అని కొనియాడారు. మన ఆలోచనలే అన్నింటికి మూలమని తెలియజేసారు. తాను ధ్యాన మార్గంలోకి ఎప్పుడు వచ్చారు, ఎందుకు వచ్చారు అనే విషయాలను తెలియజేసారు. అనంతరం బుద్ద సీఈవో క్వాంటమ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ మన ఆలోచనలే వాస్తవ రూపం దాలుస్తాయని తెలిపారు. సానుకూల ఆలోచనల ద్వారా ఏదైనా సాధించవచ్చునని తెలియజేసారు. ధ్యాన సాధనతో మన జీవిత ధ్యేయం తెలుస్తుందన్నారు. యువత పరిమిత నమ్మకాలను వదిలిస్తే ఏదైన చేయగలరని సూచించారు. అనంతరం సీనియర్ పిరమిడ్ మాస్టర్ అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ఆత్మవిద్యయే అసలైన విద్య అని, విద్యా వ్యవస్థలోకి ఆధ్యాత్మిక శాస్త్రాన్ని తీసురావాలని బ్రహ్మర్షి పత్రీజీ చెప్పేవారని గుర్తుచేసారు. అనంతరం మోటివేషనల్ స్పీకర్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ మనిషి విజయం సాధించాలంటే ఏమీ చేయాలి? ఎలాంటి క్వాలిటీస్ ఉండాలని అనే విషయాల గురించి వివరించి, ధ్యానులు, యువతకు జ్ఞానాన్ని అందించారు. నిర్వహిస్తున్న యోగా, వేదపఠనం, సంగీత నాధ ధ్యానం కార్యక్రమాలు ధ్యానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. యోగా నిపుణులు వెంకటేశ్ యోగా ఆసనాలు, ముద్రలు, చక్రాలు గురించి అద్భుతంగా వివరిస్తున్నారు .అలాగే చైతన్య, మాస్టర్ తేజాలు అద్భుతంగా వేదపఠనం చేసి ధ్యానులకు అద్భుతమైన వేద జ్ఞానాన్ని అందిస్తున్నారు. మరోవైపు మ్యూజిక్ డైరెక్టర్ సంజయ్ కింగ్ బృందం ప్రదర్శిస్తున్న సంగీత నాద ధ్యానం ధ్యానులను ఊర్రూతలూగిస్తుంది. ధ్యానులు, మాస్టర్లు ఎంతో ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడి చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల పీఎస్ఎస్ఎం జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు. ఈసందర్భంగా తాము చేస్తున్న ధ్యాన, ఆత్మ జ్ఞాన కార్యక్రమాలు, అలాగే భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ పిరమిడ్ మాస్టర్ ఎస్.హన్మంత్ రావు తమ బృందంతో పాల్గొని జిల్లాలో తాము చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే నాగర్ కర్నూల్ సీనియర్ పిరమిడ్ మాస్టర్ తిరుపతియ్య, సిద్దిపేట సీనియర్ పిరమిడ్ మాస్టర్ ఈశ్వరయ్య, కొనసీమ జిల్లా సీనియర్ పిరమిడ్ మాస్టర్ ఎన్.విజయభాస్కర్ రెడ్డి, చిత్తూరు జిల్లా సీనియర్ పిరమిడ్ మాస్టర్ హరినాథ్ బాబులు తమ బృందాలతో పాల్గొని తమ జిల్లాలో ధ్యాన విస్తరణకు తాము చేస్తున్న, అలాగే చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. మ్యానిఫెస్టేషన్ అనే అంశంపై నిర్వహించిన ప్యానెల్ డిస్కషన్ కార్యక్రమం అద్భుతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బుద్ద సీఈవో క్వాంటమ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చంద్రశేఖర్, బెంగళూరు పిరమిడ్ వ్యాలీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు శ్రేయన్స్ దాగా, పిరమిడ్ వ్యాలీ ట్రస్టీ సాయి కృపా సాగర్, పీఎంసీ హిందీ డైరెక్టర్ రామారాజు, అనువాదకురాలు స్వర్ణలత, లైఫ్ కోచ్ డెనిషా, సీనియర్ పిరమిడ్ మాస్టర్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మ్యానిఫెస్టేషన్ అంటే ఏమిటి, మ్యానిఫెస్టేషన్ ఎలా చేయాలి, మ్యానిఫెస్టేషన్ ద్వారా మనం అనుకున్నది ఎలా సాధించాలనే విషయాల గురించి తెలియజేసి జ్ఞానాన్ని అందించారు.

# వినియోగదారుల హక్కులను కాపాడాలి

## అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 24 (క్రైమ్ మిర్రర్ ):** జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు కాపాడటానికి 1986వ సంవత్సరంలో అమల్లోకి వచ్చిందని అన్నారు. ఈ చట్టాన్ని 2019లో మార్పులు చేసి, వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టంగా రూపొందించారన్నారు. వినియోగదారులు రాయితీలు, ఉచిత ప్రకటనలను ఆన్లైన్లో చూసి మోసపోవద్దు అన్నారు. ఇలాంటి మోసాలను హ్యాకర్లు గుర్తించి దోచేస్తారని, పాస్వర్డను సులువుగా పెట్టుకోవద్దని, ఓటీపీలను ఇతరులతో పంచుకోవద్దన్నారు. కొనుగోలు చేసిన వస్తువు తయారీ, చిరునామా, గడువు తేదీ మరియు కస్టమర్ కేర్ నెంబర్ ను సరి చూసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. డిజిటల్ పేమెంట్లు, క్యూఆర్ కోడ్ మరియు మొబైల్ యాప్ ద్వారా చెల్లింపులు వినియోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు, మందులు కొనేటప్పుడు బోగస్ కంపెనీల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మోసానికి గురైతే వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసి తమకు జరిగిన నష్టాన్ని తిరిగి పొందవచ్చు అని తెలిపారు. వినియోగదారులు తూకాలలో మోసపోవద్దని వస్తువు కొనుగోలు లో పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యాపారస్తులు ఉపయోగించే తూనికలు కొలతలు పరికరాలకు సకాలంలో ముద్ర వేయించుకొని లైసెన్స్ తీసుకోవాలని అన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచుగా రెస్టారెంట్లను తనిఖీ చేయాలని ఆదేశించారు. వినియోగదారుల హక్కులను కాపాడేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, వినియోగదారుల యొక్క




సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌరసరపరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి మనోహర్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్, మరియు వాలంటరీ ఆర్గనైజర్స్ జూలూరి రఘు రామాచారి, తెలంగాణ కన్స్యూమర్ సెయింట్ ఇన్ఫర్మేషన్ రైట్స్ అవేర్నెస్ ఫోరం కార్యదర్శి గుగులోతు బాలు, కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ సభ్యులు మహమ్మద్ రియాజ్ మరియు తెలంగాణ కన్స్యూమర్ ఫోరం కొత్తగూడెం సభ్యులు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎస్పీఆర్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని ఎస్ పి ఆర్ పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి ఒక్కరోజు తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రిన్సిపల్ గా శ్రీవల్లి, వైస్ ప్రిన్సిపల్ గా ఆశ్రిత, కలెక్టర్ గా షిఫా, డిప్యూటీ కలెక్టర్గా వైష్ణవి, డి ఈ ఓ గా మాధురి, డిప్యూటీ డిఈఓ గా నికిత, ఎంఈఓ గా హాంసిని విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




# స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికంగా ఎదగాలి : బడంగ్పేట్ మేయర్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లో గల ప్రజాభవన్ లో జన శిక్షణ అభియాన్ రంగారెడ్డి జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టుమిషన్, బ్యూటీషియన్ కోర్సు పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ రెడ్డి. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, స్వయం ఉపాధి ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ శిక్షణ పూర్తి చేసుకొని సర్టిఫికేట్ పొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బొల్లపల్లి కుమార్, జనశిక్షణ అభియాన్ డైరెక్టర్ రాంమోహన్, జన శిక్షణ అభియాన్ సభ్యులు విజయలక్ష్మి, పద్మావతి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో కన్నుమూసిన అభి చరణ్

**మృతుని కుటుంబానికి ఆర్థిక సహకారం అందించిన దుర్గ భవాని ఫౌండేషన్**



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాళ్ళసింగారంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి మడ్డి అభి చరణ్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. వైద్య ఖర్చులతో ఆర్థికంగా చేతికి పోయిన కుటుంబానికి చేయూతనందించడానికి గ్రామానికి చెందిన దుర్గ భవాని ఫౌండేషన్ ముందుకొచ్చింది. వాట్సప్ గ్రూపు ద్వారా దుర్గ భవాని ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిత్తలూరి విజయ్ కుమార్ వివిధ ప్రాంతాలలో ఉన్న సభ్యులందరికీ సమాచారం అందించి ప్రతి ఒక్కరు ఆర్థిక సహకారం అందించాలని కోరగా మంగళవారం నాటికి 30 వేల644 రూపాయలు సమకూరగా వచ్చిన మొత్తాన్ని మృతుని కుటుంబానికి ఫౌండేషన్ సభ్యులు అందించారు. ఆపదలో ఉన్న గ్రామస్తులను ఆదుకోవడానికి ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను గ్రామస్తులు అభినందించారు.

# ప్రపంచానికి ప్రేమ తత్వాన్ని బోధించిన మహానుభావుడు ఏసుక్రీస్తు...

**ఆయన ప్రబోధించిన జీవిత సత్యాలను ప్రతి ఒక్కరూ పాటించాలి....**

**తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్...**

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 24 (క్రైమ్ మిర్రర్) :** ప్రపంచానికి ప్రేమ తత్వాన్ని బోధించిన మహానుభావుడు ఏసుక్రీస్తు అని, ఆయన ప్రబుదించిన జీవిత సత్యాలను ప్రతి ఒక్కరు పాటించాలని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ అన్నారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ న్నువలే నీ పొరుగువారిని ప్రేమించు అంటూ బైబిల్ లో ఏసుక్రీస్తు చెప్పిన సందేశం ప్రతీ మనిషి పాటిస్తే ప్రపంచంలో వివాదాలు, యుద్ధాలే ఉండవని ఈ సందర్భంగా తెలిపారు. తప్పులకు క్షమాపణలు కోరడం.. బాధితులకు అండగా నిలవడమే క్రిస్మస్ చెప్పే సందేశమని అన్నారు. ప్రపంచానికి ప్రేమ, సేవ, కరుణ, త్యాగం, క్షమాగుణం... వంటి అద్భుతమైన జీవన మార్గాలను అందించిన జీసస్ స్ఫూర్తిని కొనసాగించేందుకు మనమంతా ఒకరినొకరు గౌరవించుకుంటూ ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. ఆ ఏసుక్రీస్తు దయతో తెలంగాణలో ప్రజలంతా పాడిపంటలు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని గొల్ల జాన్ ప్రార్థించారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 బుధవారం 25-12-2024

# గ్రామ సభ తీర్మానం ద్వారా కేటాయింపులు జరపాలి

## డబల్ బెడ్ రూమ్ కేటాయింపులపై హైకోర్టులో పూనెం ప్రదీప్ కుమార్ ఫిర్యాదు.

## నిబంధనలు పాటించలేదన్న హైకోర్టు న్యాయవాది పీవీ కృష్ణమాచారి.

## సోమవారం ముగిసిన వాదనలు...ఇష్టం వచ్చిన కేటాయింపులు చెల్లవు.

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సివి భాస్కర్ రెడ్డి.



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 24 (క్రైమ్ మిర్రర్ ):** భద్రాచలం పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులపై సోమవారం ఉదయం హైకోర్టులో వాదనలు జరిగాయి. ప్రముఖ సీనియర్ హైకోర్టు న్యాయవాది పివి కృష్ణమాచారి తన వాదనలు వినిపించారు. గతంలోనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, ఆ లిస్టును కాదని మళ్లీ కొత్తగా లిస్టు తయారుచేసి గ్రామసభ నిర్వహించకుండా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని ఇది చట్ట విరుద్ధమని, దీనివలన గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి వి భాస్కర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వాదనలు విన్న న్యాయమూర్తి డబుల్ బెడ్ రూమ్ పథకంలో లబ్ధిదారులను పిసా చట్టం ప్రకారం గ్రామ సభ తీర్మానం ద్వారా కేటాయింపులు జరపాలని అందులో రిట్ పిటిషనర్లకు కూడా అవకాశం కల్పించాలని ప్రభుత్వాధికారులు జిల్లా కలెక్టర్, తహసిల్దార్, గ్రామపంచాయతీ అధికారులకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. భద్రాచలం పట్టణంలో రెండవ విడతగా ప్రభుత్వం 250 ఇండ్లు కేటాయించగా 150 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టడం పూర్తయింది. అందుకుగాను 2023 వ సంవత్సరంలో లబ్ధిదారులనుండి దరఖాస్తులు స్వీకరించి భద్రాచలం తహసిల్దార్, రెవెన్యూ సిబ్బంది పలుమార్లు విచారణ చేసి 150 మంది లబ్ధిదారులను ఫైనల్ లిస్ట్ తయారుచేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ వారికి నివేదించడం జరిగింది. తహసిల్దార్ భద్రాచలం ప్రొసీడింగ్స్ ఆర్ సి నెం. సి/124/2023. 05-06-2023 ను అమలు చేయకపోవడం ద్వారా తమకు అన్యాయం జరిగిందంటూ రిట్ పిటిషనర్స్ పూనెం ప్రదీప్ కుమార్, బచ్చల మల్లేశ్వరరావు, పాతులూరి కవిత, పసుపులేటి చాముండేశ్వరి, సున్నం మంజుల ఇంకా 145 మంది లబ్ధిదారులను కలిపి ఎంపిక చేసినప్పటికీ వారికి ఇండ్లు కేటాయించకుండా సుమారు సంవత్సరనర రోజుల నుండి ఎప్పటికప్పుడు మీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మీకు ఇస్తామని చెబుతూ రాజకీయ ఒత్తిడిల వలన మొదట ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇండ్లు ఇవ్వలేదు. రాజకీయ స్వార్థంతో మరల కొత్త లబ్ధిదారులను ఎంపిక చేసి రహస్యంగా వారికి ఇండ్లను అప్పజెప్పే పనిలో అధికారులు ప్రయత్నిస్తుండగా సదరు రిట్ పిటిషన్ దారులు పూనెం ప్రదీప్ కుమార్ ఇతరులు హైకోర్టును ఆశ్రయించి డబ్ల్యు పి నెం. 35983/2024 ను దాఖలు చేయగా తెలంగాణ రాష్ట్ర గౌరవ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి వి భాస్కర్ రెడ్డి బెంచ్ ముందు విచారణకు రావడం జరిగింది. న్యాయమూర్తి పిటిషనర్ల వాదనతో పాటు ప్రభుత్వ తరపు గవర్నమెంట్ ప్లీడర్ (జిపి రెవిన్యూ) వాదనలు విని మొదట ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా మరో కారణంతో గ్రామ సభ నిర్వహించకుండా మరల లబ్ధిదారులను ఎలా ఎంపిక చేస్తారని, పిసా గ్రామ సభ నిర్వహించి గ్రామసభ మెజార్టీ తీర్మానం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించాలని, చట్ట పరిధిలో చేయాల్సిన పనిని ఇష్టం వచ్చినట్లు చేయడం కుదరదని తెలిపారు. ప్రభుత్వ న్యాయవాది మాట్లాడుతూ (జిపి రెవెన్యూ) గోదావరి వరద బాధితులకు, కరకట్ట నిర్వాసితులకు ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలపగా దానికి న్యాయమూర్తి స్పందిస్తూ గత సంవత్సరం ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇవ్వకుండా ఇప్పటికిప్పుడు వీరికి ఎలా ఇస్తారని ఆయన అన్నారు. దానికి దీనికి సంబంధం లేదని తెలిపారు. పిటిషనర్లు తమ అభ్యర్థనను గ్రామ సభ ఏర్పాటు చేసినప్పుడు సమర్పించాలని, పిటిషనర్ల అభ్యర్థనను పరిగణలోనికి తీసుకొని పరిశీలించి మూడు నెలల లోపు తగిన కేటాయింపులు చేయాలని న్యాయమూర్తి ఆదేశించినట్లు హైకోర్టు న్యాయవాది పీవీ కృష్ణమాచారి తెలిపారు.



## పినపాక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ .ఎల్ భాస్కర్ నాయక్

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 24 (క్రైమ్ మిర్రర్):** పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎల్ భాస్కర్ నాయక్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను ఆయన తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిధిలో గర్భిణీ స్త్రీల వివరాల నమోదు, ఓపి తదితర విషయాలను డాక్టర్ దుర్గాభవానిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దుర్గాభవాని మాట్లాడుతూ, ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, సిబ్బంది కూడా విధిగా తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారని, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది దీర్ఘకాలిక పేషెంట్లకు పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేయాలని సూచించారని డాక్టర్ దుర్గ భవాని తెలిపారు. అదే విధంగా తోగ్గుడెం పంచాయతీలో గల ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరంను కూడా తనిఖీ చేసి సిబ్బంది తీసుకోవాల్సిన విషయాలపై సూచనలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్, చైల్డ్ హెల్త్, ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బాలాజీ నాయక్, పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ దుర్గా భవాని, సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి అమిత్ షా పై చర్యలకు బిఎస్పి డిమాండ్




**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 24 :** మెదక్ జిల్లా కేంద్రంలో, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ పై పార్లిమెంట్ లో చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బహుజన సమాజ్ పార్టీ శాంతియుత నిరసన చేసింది. అమిత్ షా వెంటనే రాజీనామా చేసి బాబా సాహెబ్ అంబేద్కర్ కి క్షమాపణ చెప్పాలని మెదక్ జిల్లా బిఎస్పి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి, ఈసి మెంబెర్ కుతాడి నర్సింహులు, జిల్లా అధ్యక్షులు సిద్ధిరాములు, జిల్లా కార్యదర్శి శాంతకుమార్, నర్సాపూర్ అధ్యక్షులు తాళ్ల జనార్దన్, నర్సాపూర్ బిఎస్పి ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ మరియు శివ, భాను, అభిలాష్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## దుర్గానగర్‌లో సిపిఐ 100 సంవత్సరాల వార్షికోత్సవాలు




**గండిపేట్(క్రైం మిర్రర్):** కార్మికులు, ప్రజల శ్రేయస్సు కోసం సిపిఎం ముందుండి పోరాడుతుందని సిపిఐ రాజేంద్రనగర్ మండల సహాయ కార్యదర్శి జె.విజయానందంగౌడ్ సూచించారు. సిపిఐ 100 సంవత్సరాల వార్షికోత్సవాల సందర్భంగా దుర్గానగర్‌లో సిపిఐ బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు జె.సదానందంగౌడ్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జె.విజయానందంగౌడ్ ముఖ్య అతిథిగా హజరై పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు జె.ఆనంద్‌గౌ%వ% మాట్లాడుతూ ఈ నెల 30న సిపిఐ తెలంగాణ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో నల్గొండలో బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురైన డ్రైవర్



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రమాదవశాత్తు ఓ లారీ డ్రైవర్ విద్యుత్ షాక్‌కు గురైయ్యాడు. ఈ సంఘటనలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వివరాల ప్రకారం రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని జేఎస్ బేకరీ(బసీరెడ్డి గల్లీ) ప్రాంతంలో ఉదయం 11 గంటల సమయంలో ప్లాస్టిక్ డబ్బాల కంపెనీ పక్కన ప్రమాదం చోటు చేసుకుంది. ఏపీ31టీఎఫ్6728 నెంబర్ గల డీసీఎం వాహనం రివర్స్ తీస్తుండగా కరెంట్ తీగలకు తాకడంతో షాక్ కోట్టింది. ఈ ఘటనలో డ్రైవర్ తీవ్రంగా గాయపడి వాహనం నుంచి కింద పడిపోయాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో వారు గాయపడిన డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించారు.





## చెత్త సేకరణ పనులను పరిశీలించిన బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలు తమ ఇంట్లోని చెత్తను ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ కార్మికులకు అందించాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. మంగళవారం ఉదయం 5 గంటలకు 13వ డివిజన్‌లోని వెస్టెండ్ కాలనీ, 14వ డివిజన్‌లోని భవానినగర్ కాలనీ, 15వ డివిజన్‌లోని శాంతినగర్ కాలనీలలో చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. వంద శాతం డోర్ టూ డోర్ చెత్త సేకరణ జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు రామంజులు, సుభాష్, మల్లేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడో హత్య చేసి మూట కట్టి దుర్గానగర్ వద్ద పడేసిన దుండగులు



**గండిపేట్(క్రైం మిర్రర్):** ఓ గుర్తు తెలియని వ్యక్తిని హత్య చేసి నిర్మానుష ప్రదేశంలో పడేసిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దుర్గానగర్ చౌరస్తా హ్యాపీ వైన్స్ ఎదురుగా ఉన్న ప్రాంతంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం గోనె సంచిలో కట్టి పడేసి ఉన్నట్లు అక్కడ విధులు నిర్వహిస్తున్న జీహెచ్‌ఎంసీ పారిశుధ్య కార్మికులు గమనించారన్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకోని పరిశీలించామన్నారు. సుమారు 35 సంవత్సరాల వ్యక్తిని ఎక్కడో హత్య చేసి ప్లాస్టిక్ గోనె సంచిలో కట్టి ఇక్కడకు తీసుకువచ్చి పడేశారని గుర్తించామన్నారు. హత్యకు గురైన వ్యక్తి ఎవరు, హత్యకు గల కారణాలు తదితర వాటిపై క్షుణంగా పరిశీలిస్తున్నామన్నారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలను పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలించిన బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర




**గండిపేట్(క్రైం మిర్రర్):** ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. మంగళవారం ఉదయం కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్‌లోని మాధవినగర్, 13వ డివిజన్‌లోని బాలాజీనగర్ కాలనీ, 21వ డివిజన్‌లోని ఇందిరమ్మ కాలనీలలో సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించారు. పూర్తి వివరాలను నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ శంకరయ్య, కిష్టయ్య, బిల్ కలెక్టర్లు జహంగీర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో స్టాండ్ సమస్యను పరిష్కరించేలా చొరవ

## రంగారెడ్డి జిల్లా ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జాజాల రుద్రకుమార్



గండిపేట్(క్రైం మిర్రర్): ఆరాంఘర్ చౌరస్తాలోని ఆటో స్టాండ్ సమస్యను పరిష్కరించేలా చొరవ తీసుకోవడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జాజాల రుద్రకుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం సిఐటియూ రాజేంద్రనగర్ మండల ట్రాన్స్‌ఫోర్ట్స్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి కాలే రాజు అధ్యక్షతన రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ ఉపకమీషనర్ రవికుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాజాల రుద్రకుమార్ మాట్లాడుతూ ఆరాంఘర్ నుంచి మెహిదీపట్నం బస్‌స్టాప్ రోడ్డులో గత చాలా సంవత్సరాల కాలం నుంచి ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. 50 మంది ఆటో కార్మికులు ఈ మధ్యకాలంలో ఆరాంఘర్ చౌరస్తాలో పబ్లిక్ రద్దీ పెరిగే ఉన్నది కాబట్టి అక్కడ ఆటోలు ఆపడం ఇబ్బంది గురవుతుందన్నారు. చౌరస్తాలోపిల్లర్ నెంబర్ 319%-%320 మధ్యలో ఖాళీ స్థలం ఉందని అక్కడ వివిధ ప్రాంతాలకు సంబంధించిన టూ వీలర్ వాహనాలు అక్కడ పెట్టి పార్కు చేసి వెళ్లిపోతున్నారన్నారు. కొంత మంది ఏకంగా వారం రోజులు కూడా టు వీలర్ అక్కడే గుర్తు తెలియని వ్యక్తులు పార్కు చేస్తున్నారన్నారు. ఆటో కార్మికుల పార్కింగ్ సమస్య పరిష్కారం కావాలంటే ట్రాఫిక్ సీఐ చొరవ చూపి ఆటో కార్మికులకు ఆ స్థలంలో ఆటోలు పార్కు చేసే విధంగా పర్మిషన్ ఇవ్వాలని కోరామన్నారు. దీనికి ట్రాఫిక్ సీఐ సానుకూలంగా స్పందించారన్నారు. మున్సిపల్ కమీషనర్ ఒకవేళ రాబోయే రోజుల్లో అక్కడ గ్రీనరీ లేదా రోడ్డు డెవలప్‌మెంట్ అయినట్లయితే సమాచారం ఇస్తే అప్పుడు అడ్డాను పక్కకు జరపాల్సి ఉంటుందని ఆయన సూచించారన్నారు. విషయాన్ని రాతపూర్వకంగా రాసి పరిష్కారం చేయడం కోసం కృషి చేస్తానని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఆరాంఘర్ ఆటో యూనియన్ నాయకులు ఇమ్రాన్, శ్రీను, లతీఫ్, రజాక్, భాషా, నారాయణ, మూర్తినాయక్, ఈశ్వర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## నిఘా నేత్రాలను ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

గండిపేట్(క్రైం మిర్రర్): ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలతో పాటు ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని రాజే ంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ సూచించారు. భవానీ కాలనీలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూ.3.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక్క నిఘా నేత్రం వంద మంది పోలీసులతో సమానం అన్నారు. కార్యాలయాలు, వీధులలో కాకుండా ప్రతి ఇంటోల కూడా వ్యక్తిగతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. నేరాత నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో సహకరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, ఏసిపి, ధనంజయ్, ప్రేమ్ గౌడ్, లక్ష్మారెడ్డి, యాంజల శేఖర్ నేత, కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.







## నార్సింగిలో మున్సిపల్ నిధులతో జంక్షన్ ఏర్పాటు చేయాలి: కౌన్సిలర్ ఉషారాణి

గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజల సౌకర్యార్థం పనులను చేపట్టాలని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉషారాణి వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం జరిగిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో చైర్ పర్సన్ నాగపూర్ణశ్రీనివాస్, వైస్ చైర్మన్ విజయ్‌బాబు, కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. ఆమె మాట్లాడుతూ నార్సింగి చౌరస్తాలో ఉన్న ఆవు విగ్రహం వద్ద మున్సిపల్ నిధులతో జంక్షన్ ఏర్పాటు చేయాలని కోరారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాలిటీ ఆర్‌కే సర్కిల్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి నివాసంలో క్రిస్మస్ వేడుకల సందర్భంగా కేక్‌కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రిస్మస్ మానవాళికి కరుణ శాంతి ప్రేమ దయాగుణం సౌభ్రాతృత్వం బోధిస్తుందని ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు జరుపు కున్న పండుగ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవులు యేసు ప్రభువు చెప్పిన మార్గంలో పయనిస్తూ ప్రపంచ శాంతి కోసం ప్రార్థించడం గొప్ప విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు,నారింగి మార్కెట్ కమిటి సభ్యులు ఏర్పుల కుమార్, శివగంగా తదితరులు పాల్గొన్నారు.





## నాణ్యత ప్రమాణాలు పాటిస్తు అభివృద్ధి పనులను చేపట్టాలి

### రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

గండిపేట్(క్రైం మిర్రర్): అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోని నాణ్యత ప్రమాణాలు పాటిస్తు పూర్తి చేసేలా చూడాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు మంగళవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలిపురం, న్యూ దుర్గానగర్, బాబుల్‌రెడ్డినగర్ బస్తీ సమస్యలపై పర్యటించారు. అదే విధంగా నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ పైపులైన్ పనులను, నూతన సీసీ రోడ్లను జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి కాలనీలలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి నాణ్యత లోపాలు లేకుండా ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా పనులు పూర్తి చేయాలన్నారు. దుర్గానగర్‌లోని నాలాపై స్లాబ్ పనుల కోసం ప్రాజెక్టు ఆఫీస్‌లో మాట్లాడడం జరిగిందన్నారు. బాబుల్‌రెడ్డినగర్‌లో రైన్ వాటర్ డ్రైనేజీ లైన్ అవసరం ఉన్న చోట పొడిగించాలని వ్యవస్థ పూర్తి పనులు అనంతరం సీసీ రోడ్డు వేయాలన్నారు. ఇబ్బందులు తలెత్తకుండా పనులను పూర్తి చేయాలన్నారు. ఎంటమాలజీ, శానిటేషన్ సిబ్బంది కాలనీ పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ నర్సింహ్మమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ భాను, జలమండలి మేనేజర్ ఖాదర్, వర్క్ ఇన్‌ప్పెక్టర్ లోక్‌నాథ్, జాషువా, ప్రకాష్, స్థానిక నాయకులు కష్ణ, ఎల్.వి.రెడ్డి, జంగారెడ్డి, వెంకటరమణగుప్తా, రమేష్ రెడ్డి, మధుసూదన్, మన్మోహన్‌రెడ్డి, తలారి చిన్న, శ్రీకాంత్‌రెడ్డి, పాండుయాదవ్, కృష్ణయాదవ్, శంకర్, గోపాల్‌నాయక్, శేఖర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సీతారాం మరణం తీరని లోటు...

### కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నాయకులు.




గండిపేట్(క్రైం మిర్రర్): మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ ఎస్టీ మోర్చా ప్రధాన కార్యాదర్శి పి.రామారావు కుటుంబాన్ని బీజేపీ సీనియర్ నాయకులు మంగళవారం పరామర్శించారు. గత బుధవారం శబరిమలై దర్శనం చేసుకోని తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన డాక్టర్ సీతారాం ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబాన్ని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, జిల్లాసభ్యత్వ ప్రముఖ్, జిల్లా కార్యదర్శి మోంద్ర కొమురయ్య, రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ పోనమనేని మల్లేష్‌యాదవ్, ఎస్సీ మోర్చా చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ జోగు రవి, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి నెల్లుట్ల జగన్, యాదగిరి, అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సాబాద విజయ్‌కుమార్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడ్లకాడి రవి, ఎస్సీ మోర్చా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆదిముల చంద్రశేఖర్, డివిజన్ బీసీ మోర్చా అ్యధ్యక్షుడు మోహన్, ఎస్టీ మోర్చా సభ్యులు రాజు, సీనియర్ నాయకులు గుర్రం శంకర్ తదితరులు ఆయన నివాసానికి చేరుకోని పరామర్శించారు. ఆయన లేని లోటు సమాజానికి, కుటుంబానికి ఎవరూ తీర్చలేమన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అన్ని వేళలా మీ కుటుంబానికి అండగా ఉంటామని నాయకులు హామీ ఇచ్చారు.

## పీఅండ్‌టీ కాలనీలో స్ట్రీట్ లైట్లను ప్రారంభించిన బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్

గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజా అవసరాలను తెలుసుకోని వాటికి అనుగుణంగా సమస్యలను పరిష్కరిస్తున్నామని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్ అన్నారు. హెచ్ఎండిఏ స్ట్రీట్‌లైట్‌లను పిఅండ్‌టి కాలనీలోని 60 ఫీట్ల రోడ్‌లో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాత్రి సమయంలో వీధిలైట్లు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా చిన్నారులు, మహిళలు రోడ్డుపైకి రావాలంటే భయపడుతున్నారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకోని సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించి పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నదీమ్, రాజు, అఫ్జల్, నవీన్ తదితరులున్నారు.



## అండర్ 19 ప్రపంచకప్ జట్టులోకి గొంగడి త్రిష

### మహిళల అండర్ 19 టీ20 ప్రపంచకప్ కు భారత జట్టు ప్రకటన

మహిళల అండర్ 19 టీ20 ప్రపంచకప్ టోర్నీలో బరిలోకి దిగే భారత జట్టును భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ప్రకటించింది. 15 మంది సభ్యులతో కూడిన జట్టు వివరాలను మహిళా సెలెక్షన్ కమిటీ మంగళవారం వెల్లడించింది. ఈ జట్టుకు నిక్కీ ప్రసాద్ సారథ్యం వహించనుండగా.. సానికా చల్కే డిప్యూటీగా వ్యవహరించనుంది. తెలుగు రాష్ట్రాలకు చెందిన ముగ్గురు అమ్మాయిలకు ఈ జట్టులో చోటు దక్కింది. హైదరాబాద్‌కు చెందిన గొంగడి త్రిష, కేసరి ధృతితో పాటు విశాఖపట్టణానికి చెందిన షబ్నమ్ అండర్ 19 ప్రపంచకప్‌కు ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన మహిళల అండర్ 19 ఆసియా కప్ టోర్నీలో ఈ ముగ్గురు మెరుగైన ప్రదర్శన చేశారు. గొంగడి త్రిష హాఫ్ సెంచరీతో చెలరేగి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకుంది. అండర్ 19 ప్రపంచకప్ జట్టులోకి ఇద్దరు వికెట్ కీపర్లను తీసుకున్నారు. మరో ముగ్గురు ప్లేయర్లను స్టాండ్ బైగా ఎంపిక చేశారు. మలేసియాలోని కౌలాలంపూర్ వేదికగా జనవరి 18 నుంచి ఫిబ్రవరి 2 వరకు ఈ టోర్నీ జరగనుంది. మొత్తం 16 జట్లు బరిలోకి దిగగా.. నాలుగు గ్రూప్‌లు విభజించారు. ప్రతీ గ్రూప్‌లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన జట్లు సూపర్-6కు క్వాలిఫై అవుతాయి. సూపర్ సిక్స్‌లో రెండు గ్రూప్‌ల్లో టాప్-2లో నిలిచిన జట్లు సెమీఫైనల్ చేరుతాయి. గ్రూప్-ఏలో మలేసియా, శ్రీలంక, వెస్టండీస్‌తో ఉన్న భారత్ ఉంది. జనవరి 19న వెస్టిండీస్‌తో తొలి మ్యాచ్ ఆడనుంది. 21న మలేసియా రెండో మ్యాచ్, జనవరి 23 శ్రీలంకతో మూడో మ్యాచ్‌లో తలపడనుంది. అండర్ 19 స్థాయిలో ఇది రెండో మహిళా టీ20 ప్రపంచకప్ కాగా.. 2023లో జరిగిన అరంగేట్ర అండర్ 19 ప్రపంచకప్‌లో భారత్ విజేతగా నిలిచింది.

భారత జట్టు: నిక్కీ ప్రసాద్(కెప్టెన్), సానికా చల్కే(వైస్ కెప్టెన్), గొంగడి త్రిష, కమిలిని జి(వికెట్ కీపర్), భవికా అహిరె(వికెట్ కీపర్), ఈశ్వరి అవసరె, మిథిలా వినోద్, జోషితా వీజే, సోనమ్ యాదవ్, పర్ణికా సిసోదియా, కేసరి ధృతి. ఆయుషి, శుక్లా, అనందితా కిశోర్, షబ్నమ్, వైష్ణవి.స్టాండ్ బై ప్లేయర్లు:నందన, ఐరా, అనధి



## కేఎల్ రాహుల్ హ్యాట్రిక్ సెంచరీ సాధించేనా?

ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న టీమిండియా డిసెంబర్ 26 నుంచి నాలుగో టెస్టు మ్యాచ్ ఆడనుంది. ఈ బాక్సింగ్ డే టెస్టు మ్యాచ్‌లో కన్నడిగు కేఎల్ రాహుల్ హ్యాట్రిక్ సెంచరీ పూర్తి చేసే అవకాశం ఉంది. నిజానికి, ఇప్పటివరకు ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా అత్యంత ప్రభావవంతమైన, విజయవంతమైన బ్యాట్స్‌మెన్‌లలో కేఎల్ రాహుల్ ఒకడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఇప్పటి వరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియన్ స్టార్ ట్రావిస్ హెడ్ తర్వాత ఏ బ్యాట్స్‌మెన్ అయినా నిలకడగా రాణించాడంటే అది రాహుల్ మాత్రమే. సిరీస్ ప్రారంభానికి ముందు రాహుల్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకోవడంపై అందరూ ప్రశ్నలు లేవనెత్తారు. అయితే, ఇప్పుడు అందరూ అతనిని ప్రశంసిస్తున్నారు. రాహుల్ ఇప్పటివరకు కొన్ని బలమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. కానీ, అతని బ్యాట్ నుంచి ఒక్క సెంచరీ కూడా రాలేదు. అయితే, మెల్ బోర్న్ వేదికగా జరగనున్న నాలుగో టెస్టులో రాహుల్ హ్యాట్రిక్ సెంచరీలు పూర్తి చేసే అవకాశం ఉంది. బోర్డర్ గవాస్కర్ టెస్టు సిరీస్‌లో ఇప్పటికే రెండు బలమైన అర్ధసెంచరీలు సాధించిన రాహుల్ నుంచి ఇప్పుడు భారీ ఇన్నింగ్స్ ఆశిస్తున్నారు. బహుశా ఈ నిరీక్షణ మెల్‌బోర్న్‌లోనే ముగుస్తుంది. నిజానికి, రాహుల్ గత రెండు వరుస బాక్సింగ్ డే టెస్టుల్లో సెంచరీ సాధించగా, ఇప్పుడు మూడో టెస్టులో సెంచరీ పూర్తి చేస్తే రాహుల్ హ్యాట్రిక్ సెంచరీలు పూర్తి చేస్తాడు. గతంలో దక్షిణాఫ్రికాలో జరిగిన 2 బాక్సింగ్ డే టెస్టుల్లో రాహుల్ రెండు సెంచరీలు సాధించాడు. 2021లో జరిగిన బాక్సింగ్ డే టెస్టులో 123 పరుగుల ఇన్నింగ్స్ ఆడిన రాహుల్.. ఆ తర్వాత గతేడాది 2023లో జరిగిన బాక్సింగ్ డే టెస్టులో 101 పరుగులు చేశాడు. ఈ రెండు టెస్టుల్లోనూ టీమిండియా అత్యధిక స్కోరు చేసిన ఆటగాడిగా నిలిచాడు.

## నా సృజనాత్మకతకు భవిష్యత్తు లేదు

### అందుకే రిటైర్మెంట్ ప్రకటించా

### టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్



తనలోని సృజనాత్మకతకు భవిష్యత్తు లేదనిపించడంతోనే రిటైర్మెంట్ ప్రకటించానని టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం టీమిండియాతో కలిసి ఆసీస్ పర్యటనకు వెళ్లిన అశ్విన్.. గబ్బా వేదికగా జరిగిన మూడో టెస్ట్ అనంతరం ఆకస్మాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించాడు. దాంతో అందరూ అవాక్కయ్యారు. ఇంత త్వరగా.. సిరీస్ మధ్యలో అశ్విన్ ఎందుకు రిటైర్మెంట్ తీసుకున్నాడని తర్జన భర్జనలు పడ్డారు. ఏదో అసంతృప్తితోనే తప్పుకున్నాడని కూడా సందేహాలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే అశ్వినే స్వయంగా తన రిటైర్మెంట్ గల కారణాన్ని వెల్లడించాడు. ఓ ఛానెల్‌తో మాట్లాడుతూ.. తన రిటైర్మెంట్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'నేను ఏ విషయాన్నైనా పెద్దగా సాగతీయను. జీవితంలో ఏ రోజు కూడా అభద్రతా భావానికి గురి కాలేదు. ఈ రోజు నాకు దక్కింది. రేపు కూడా నా వద్దే ఉంటుందని ఏ మాత్రం నమ్మను. ఈ ఆలోచన విధానమే నన్ను ఈ స్థాయిలో నిలబెట్టింది. నేను చాలా పెద్దగా ఆలోచిస్తాను. నా గురించి జనాలు సంబరాలు చేసుకుంటున్నారంటే అస్సలు నమ్మను. నా కంటే ఆటే గొప్పదని భావిస్తాను. నా రిటైర్మెంట్‌పై నేను చాలా సార్లు ఆలోచించాను. ఏ రోజైనా నిద్ర లేవగానే నాలోని సృజనాత్మకతకు భవిష్యత్తు లేదనుకుంటే అదే రోజు నేను ఆటను వదిలేస్తాను. హఠాత్తుగా ఎందుకో నాకు ఆ రోజు అలాగే అనిపించింది. అందుకే వదిలేశాను. ఆట కోసం నా సర్వస్వం ఇచ్చాను. గత కొన్నేళ్లుగా విభిన్నమైన నైపుణ్యాలు, ప్రతిభతో చాలా క్రికెట్ ఆడాను. నా ఆట గురించి ఇతరులకు చెప్పగలగడం చాలా ప్రత్యేకమైంది. మనల్ని మనం అన్వేషించుకొంటేనే అది సాధ్యమవుతోంది. ఆట గురించి మాట్లాడే విస్తృతమైన పరిజ్ఞానాన్ని నాకు ఇచ్చింది. రిటైర్మెంట్ ప్రకటించినందుకు ఎలాంటి పశ్చాత్తాపం లేదు. ఎందుకంటే అది పూర్తిగా నా నిర్ణయం. క్రికెట్ నాకు చాలా ఇచ్చినందుకు సంతోషంగా ఉంది.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై అశ్విన్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఇతర కెప్టెన్ల కన్నా ధోనీ సారథ్యం విభిన్నంగా ఉంటుందని చెప్పాడు.'ధోనీ ప్రాథమిక విషయాలను బాగా చేస్తాడు. కానీ, చాలా మంది కెప్టెన్లు వాటిని పెద్దగా పట్టించుకోరు. దాంతో మ్యాచ్ వారికి సమస్యగా మారిపోతుంది. ధోనీ బౌలర్ చేతికి బంతిని ఇస్తూనే అవసరమైన ఫీల్డింగ్ పేటుకోమని చెబుతాడు. అందుకు తగ్గట్లు బంతులు వేయమంటాడు. కొన్నిసార్లు బ్యాటర్లు.. బౌలర్ల లూజ్ డెలివరీలను బౌండరీ బాదినా ఏమనడు. బౌలింగ్ నుంచి తప్పించడు. కానీ నా బౌలింగ్‌లో ఎవరైనా కట్ లేడ్ డ్రైవ్ షాట్ ఆడితే మాత్రం ధోనీ కోప్పడుతాడు. బౌలింగ్ కూడా ఇవ్వడు. ఇలాంటి ప్రాథమిక విషయాల్లో ధోనీ కఠినంగా ఉంటాడు కాబట్టే ధోనీ సక్సె స్ అయ్యాడు.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.



## ఛాంపియన్స్ ట్రోఫీ-2025 షెడ్యూల్ విడుదల

### ఫిబ్రవరి 19 నుండి ప్రారంభం

### కరాచీలో న్యూజిలాండ్ , పాకిస్తాన్‌ల మధ్య మొదటి మ్యాచ్

### మార్చి 9న జరగనున్న ఫైనల్ సమరం

క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్. మినీ వరల్డ్ కప్ గా భావించే ప్రతిష్ఠాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మంగళవారం (డిసెంబర్ 24) ప్రకటించింది. ఈ మేరకు ఐసీసీ తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ను రిలీజ్ చేసింది. నిజానికి ఈ టోర్నీ షెడ్యూల్ ఇప్పటికే విడుదలై ఉండాల్సింది.  కానీ టోర్నీ నిర్వహణ విషయంలో భారత్, ఆతిథ్య పాకిస్థాన్ మధ్య నెలకొన్న గందరగోళం కారణంగా ఈ షెడ్యూల్ విడుదల కాలేదు. ఎట్టకేలకు ఈ రెండు దేశాల డిమాండ్లను పరిగణణలోకి తీసుకున్న ఐసీసీ మంగళవారం టోర్నీ అధికారిక షెడ్యూల్ ను రిలీజ్ చేసింది .ఈ టోర్నీలో ఫైనల్‌తో కలిపి మొత్తం 15 మ్యాచ్‌లు జరగనున్నాయి. మొత్తం 8 జట్లు ఈ టోర్నీలో తమ అదృష్టం పరీక్షించుకోనున్నాయి. ఈ 8 జట్లను 4-4 ప్రకారం 2 గ్రూపులుగా విభజించారు. %×జజ% విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం, టోర్నమెంట్ ఫిబ్రవరి 19 నుండి ప్రారంభమవుతుంది. మొదటి మ్యాచ్ న్యూజిలాండ్, ఆతిథ్య పాకిస్తాన్ జట్ల మధ్య కరాచీ వేదికగా జరుగుతుంది. మార్చి 9న ఫైనల్ జరగనుంది. టీమ్ ఇండియా తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. ఇక టోర్నీలో భాగంగా ఫిబ్రవరి 23న దుబాయ్ వేదికగా భారత్-పాకిస్థాన్‌ల మధ్య హైవోల్టేజీ మ్యాచ్ జరగనుంది. లీగ్ రౌండ్‌లో చివరి మ్యాచ్‌లో భారత్ మార్చి 2న న్యూజిలాండ్‌తో తలపడనుంది. ఐసీసీ రిలీజ్ చేసిన షెడ్యూల్ ప్రకారం..ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడే 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఏలో పాకిస్థాన్, భారత్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, గ్రూప్ బీలో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్థాన్, ఇంగ్లండ్ ఉన్నాయి. భారత జట్టు తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. ఒకవేళ రోహిత్ సేన ఫైనల్‌కు చేరితే అది కూడా లాహోర్‌లో కాకుండా దుబాయ్‌లో జరుగుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు రిజర్వ్ డేని నిర్ణయించారు. మార్చి 9న ఫైనల్ జరగకపోతే మార్చి 10న మ్యాచ్ జరగనుంది. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ  సెమీ-ఫైనల్ కు రిజర్వ్ డే లేదు.

GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# వైసీపీ పోరుబాట పోస్టర్ ఆవిష్కరణ

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో కరెంటు చార్జీలు పెంపుపై వైఎస్సార్సీపీ పోరుబాట పోస్టర్‌ను మంగళవారం విడుదల చేశారు. ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి, గుడివాడ అమర్నాథ్, బూడి ముత్యాల నాయుడు పార్టీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులు ఈ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. 44 సంవత్సరాల అనుభవాన్ని ప్రజలను మోసం చేయడానికి ఉపయోగిస్తున్నారని మండిపడ్డారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా 27వ తేదీన నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. "మేము ఎన్డీఏ పక్షం కాదు, ఇండియా పక్షం కాదు. మేము మొదటి నుంచి న్యూట్రల్‌గానే ఉన్నాం. రాష్ట్ర ప్రయోజనాలే మాకు ముఖ్యం. మేము మొదటి నుంచి చెప్తున్నాం జెమిలి ఎన్నికలు వస్తాయని. జేపీసీలో నేను కూడా ఒక సభ్యుడిని. జేపీసీ ప్రతి రాష్ట్రంలోని పర్యటిస్తుంది. ప్రతి రాజకీయ పార్టీని కలుస్తుంది. జేపీసీకి పార్టీ వైఖరిని వైఎస్ జగన్ స్పష్టం చేస్తారు" అని విజయసాయిరెడ్డి వెల్లడించారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పిలుపు మేరకు ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టనున్నట్లు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలు రూపాయి కూడా పెంచమని హామీ ఇచ్చారని.. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున విద్యుత్ ఛార్జీలు పెంచారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే 15 వేల కోట్లకు పైగా భారాన్ని మోపారన్నారు. వైఎస్ జగన్ ఆదేశాల మేరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. వచ్చే నెల నుంచి రూపాయిన్నర వరకు యూనిట్‌పై భారం పడుతుందన్నారు. ఆరు నెలల కాలంలో 75 వేల కోట్ల రూపాయలు అప్పు చేశారని.. సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. నాణ్యమైన విద్యుత్తు, విద్య, వైద్యాన్ని అందిస్తామని చెప్పి నాణ్యమైన మద్యాన్ని అందజేస్తున్నారంటూ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యలు చేశారు.

# పేర్ని నాని పిటిషన్‌పై హైకోర్టు అభ్యంతరం




**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** గోడౌన్ నుంచి రేషన్ బియ్యం మాయం చేసిన వ్యవహారంలో మాజీ మంత్రి పేర్ని నాని , ఆయన కుమారుడు కిట్టు వేసిన పిటిషన్లపై ఏపీ హైకోర్ట్‌లో మంగళవారం విచారణ జరిగింది. విచారణకు హాజరుకావాలంటూ మచిలీపట్నం పోలీసులు ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ పేర్నినాని, ఆయన కుమారుడు పేర్ని కృష్ణమూర్తి దాఖలు చేసిన పిటిషన్‌పై ధర్మాసనం విచారించింది. అయితే ఈ నెల 22న విచారణకు హాజరుకావాలని పోలీసులు నోటీసులు ఇచ్చారని న్యాయమూర్తి గుర్తుచేశారు. గడువు ముగిసిన నేపథ్యంలో పిటిషన్ విచారణపై న్యాయమూర్తి అభ్యంతరం వ్యక్తం చేశారు. వ్యాజ్యం ఉపసంహరణకు అనుమతి ఇవ్వాలని, తిరిగి పోలీసులు నోటీసులు ఇస్తే కోర్టును ఆశ్రయించేందుకు వెసులుబాటు ఇవ్వాలని న్యాయస్థానాన్ని న్యాయవాదులు అభ్యర్థించారు. అందుకు న్యాయమూర్తి అంగీకారం తెలిపారు. మచిలీపట్నంలో వైసీపీ నేత పేర్నినాని సతీమణి జయసుధ మచిలీపట్నంలోని తన గోడౌన్‌ను పౌరసరఫరాలశాఖకు లీజుకిచ్చారు. అయితే ఇందులో నిల్వ చేసిన రేషన్ బియ్యం మాయం అయ్యాయని పేర్కొంటూ చింతం కోటిరెడ్డి అనే అధికారి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా జయసుధపై పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు రేషన్ బియ్యం మాయం కేసులో పేర్ని నాని సతీమణి జయసుధ బెయిల్ పిటీషన్ మరోసారి వాయిదా పడింది. పీపీ సెలవులో ఉండటంతో మరోసారి బెయిల్ పిటీషన్‌ను న్యాయమూర్తి ఈనెల 27కు వాయిదా వేశారు. ఈరోజు ప్రాసిక్యూషన్ తరపున కౌంటర్ దాఖలు చేయాల్సి ఉండగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయ సెలవు పెట్టారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ హాజరుకాకపోవటంతో పిటిషన్‌ను న్యాయమూర్తి ఈనెల 27కు వాయిదా వేశారు. అలాగే కౌంటర్ దాఖలు విషయంలో పోలీసుల తీరుపై కూడా జడ్జి అసహనం వ్యక్తం చేశారు. పేర్నినాని సతీమణి జయసుధ బెయిల్ పిటిషన్‌పై వాయిదా పడటం ఇది నాలుగోసారి. కాగా.. కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలం పొట్లపాలెంలో పేర్ని నాని సతీమణి జయసుధ పేరిట ఉన్న గోదాముల్లో రేషన్ బియ్యం మాయమైన సంగతి తెలిసిందే. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో సుమారు 187 టన్నుల పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలించినట్టు వెలుగులోకి వచ్చింది. ఈ కేసుకు బయటకు వచ్చినప్పటి నుంచి పేర్నినాని కుటుంబం అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. గత పది రోజులుగా పేర్ని నాని సతీమణి జయసుధ అజ్ఞాతంలో ఉన్నారు. కొద్దిరోజుల క్రితం పేర్నినాని బయటకు వచ్చి హైకోర్టును ఆశ్రయించారు. ముందస్తు బెయిల్ మంజూరు చేయాల్సిందిగా హైకోర్టులో పిటిషన్ వేశారు. బెయిల్‌పై క్లారిటీ వచ్చే వరకు పేర్నినాని సతీమణిని బయటకు వచ్చే అవకాశం లేదని తెలుస్తోంది. మరోవైపు పేర్నినాని భార్యపై పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. అలాగే ఇటీవల పేర్నినాని కుటుంబానికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. విచారణకు సహకరించాల్సిందిగా పేర్నినాని ఇంటికి వెళ్లి పోలీసులు నోటీసులు ఇచ్చారు. అయితే పేర్నినాని ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఇంటి గోడకు నోటీసులను అంటించారు. నోటీసులను పేర్నినాని చూడకపోవడంతో మరోసారి నోటీసులు ఇస్తామని పోలీసులు చెబుతున్నారు.

# ఈవీఎం గోదాముకు పటిష్ట భద్రత


## జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** ఈవీఎంల భద్రతకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. సాధారణ తనిఖీలలో భాగంగా గొల్లపూడి మార్కెట్ యార్డులో ఈవీఎంలను భద్రపరిచే గోదామును మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పరిశీలించారు. వీఎంల భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. సీసీ టీవీ కెమెరాల వ్యవస్థను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను ఎన్నికల సంఘానికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈవీఎం గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పటిష్ట పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. తనిఖీలో డిఆర్వో ఎం. లక్ష్మీ నరసింహం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధరలపై ప్రభుత్వం కుంభకర్ణ నిద్ర

## ఎక్స్ వేదికగా మండిపడ్డ రాహుల్



**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ధరలు పెరుగుతున్నా పట్టించుకోవడం లేదంటూ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పెరుగుతున్న ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం కుంభకర్ణుడిలా నిద్ర పోతోందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. 'కొన్ని రోజుల క్రితం స్థానిక కూరగాయల మార్కెట్‌కు వెళ్లాను. అక్కడ సామాన్యులను కలిసి మాట్లాడాను. పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న చిన్న విషయాలకు వారు రాజీ పడాల్సి వస్తుంది. గతంలో రూ.40 ఉండే కిలో వెల్లుల్లి ధర ప్రస్తుతం రూ.400 పలుకుతోంది. ఇలా ధరలు పెరిగిపోతుంటే.. ప్రజలు ఇంక పొదుపు ఏం చేయగలుగుతారు. ద్రవ్యోల్బణం పెరగడంతో సామాన్యుడి వంట గది బ్జడెట్ వారి చేయి దాటిపోతోంది. కేంద్రప్రభుత్వం ధరలను నియంత్రించకుండా.. కుంభకర్ణుడిలా నిద్రపోతోంది' అని విమర్శించారు. రాహుల్ గాంధీ ఇటీవల గిరినగర్‌లోని కూరగాయల మార్కెట్‌ను సందర్శించారు. అక్కడ సామాన్యులతో ధరల పెరుగుదలపై చర్చించారు. అంతేకాకుండా దానివల్ల వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ధరలు పెరగడంతో ఆహారపు అలవాట్లను మార్చుకోవాల్సి వస్తుందని ఈసదర్భంగా కొందరు మహిళలు రాహుల్‌కు తెలిపారు. దీనికి సంబంధించిన వీడియోను ఆయన ఎక్స్ వేదికగా పంచుకున్నారు.

# ఇంజిన్ రూమ్‌లో పేలుడు ఘటన

## మధ్యధరా సముద్రంలో రష్యా నౌక మునక

**మాస్కో,(క్రైమ్ మిర్రర్):** రష్యాకు చెందిన ఓ కార్గో నౌక మధ్యధరా సముద్రంలో మునిగిపోయింది. ఇంజిన్ రూమ్‌లో పేలుడు సంభవించడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని ఆ దేశ విదేశాంగ శాఖ ధ్రువీకరించింది. నౌకలో ఉన్న 16 మంది సిబ్బందిలో 14 మందిని రక్షించామని, ఇద్దరు గల్లంతయ్యారని అధికారులు తెలిపారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ఈ ఘటన చర్చనీయాంశమైంది. ఈ కార్గోషిప్ డిసెంబర్ 11న రష్యాలోని సెయింట్ పీటర్‌బర్గ్ నుంచి బయల్దేరింది. సోమవారం చివరిగా దానినుంచి సిగ్నల్ అందింది. వ్లాదివొస్తోక్ పోర్ట్‌లో అమర్చడం కోసం అందులో కొన్ని పరికరాలను తరలిస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ కంటైనర్లను ఖాళీ చేసుకుని నౌకను సిరియా పంపాలని రష్యా భావించినట్లు కొన్ని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. తిరుగుబాటుదారుల నియంత్రణలో ఉన్న సిరియాలో ప్రస్తుతం కల్లోల పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆ దేశంలో ఉన్న తమ ఆయుధ సామగ్రిని స్వదేశానికి తీసుకొచ్చుకునేందుకు మాస్కో ఈ నౌకను పంపించాలని భావించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈలోగా ప్రమాదం జరిగి నౌక మునిగిపోవడం గమనార్హం.

# వీసా లేకున్నా మలేషియా టూర్

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** భారతీయులు మరో రెండేళ్ల వరకూ వీసా లేకున్నా మలేషియాకు వెళ్లవచ్చు. 2026 డిసెంబర్ 31 వరకూ వీసా లేకుండా తమ దేశంలో 30 రోజులు పర్యటించవచ్చని అక్కడి ప్రభుత్వం తెలిపింది. 2025 ఏషియన్ చాంపియన్ షిప్ చైర్మన్ షిప్ మలేషియాకు రానున్నది. ఈ నేపథ్యంలో మలేషియాలో పర్యటనకు ఏర్పాట్లు చేసుకోవచ్చునని మలేషియా హోంశాఖ సెక్రటరీ జనరల్ దాటుక్ అవాంగ్ అల్లిక్ జెమాన్ తెలిపారు. పర్యాటక రంగం విస్తరణ, ఆర్థిక వఅద్ధి ఉద్దీపనకు తొలుత 2023 లో మలేషియా వీసా మినహాయింపు ప్రక్రియ ప్రారంభించింది.

# వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచుకోవాలి : మంత్రి నాదెండ్ల మనోహర్



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** వినియోగదారుల చట్టంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. వినియోగదారుల హక్కులు, సదుపాయాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్ షాపింగ్‌కు అలవాటు పడ్డామని.. ఇక్కడ మోసపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సలహా ఇచ్చారు. వినియోగదారుల హక్కులు మర్చిపోయేలా కొందరు వ్యవహరిస్తున్నారన్నారు. టీ పౌడర్ నుంచి కందిపప్పు వరకు కల్తీ జరుగుతుందని తెలిపారు. పిల్లలు తినే చాక్లెట్లలోనూ కల్తీ జరుగుతుందని చెప్పారు. వీటిని నివారించేందుకు అందరు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ధాన్యం సేకరణ తర్వాత 24 గంటల్లోనే ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని చెప్పారు. ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో జవాబుదారీతనం ఉండాలని అన్నారు. దీపం - 2 పథకం ద్వారా 75 లక్షల గ్యాస్ సిలిండర్లు అందించామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం మాదిరిగానే ప్రతి ప్రైవేట్ సంస్థ జవాబుదారీతనంతో ఉండాలని అన్నారు. చట్టాలు తీసుకువస్తే సరిపోదు, అవి యాక్టివ్‌గా ఉండాలన్నారు. ప్రతి పాఠశాల, కళాశాలలో వినియోగదారుల క్లబ్‌లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆహార కల్తీ నివారణకు జిల్లాకో ల్యాబ్ ఏర్పాటుకు ఆలోచిస్తున్నామన్నారు.

# నా భార్యను శిక్షించండి... నా కుమారుడిని రక్షించండి


## సెల్ఫీ వీడియో తీసుకొని వ్యక్తి ఆత్మహత్య

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** జిల్లాలో ఓ వ్యక్తి ఆత్మహత్య తీవ్ర కలకలం రేపుతోంది. పెనుమూరు మండలం గుంటిపల్లి గ్రామానికి చెందిన మోహనా చారి (45) ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ముందు మోహనాచారి తీసిన సెల్ఫీ వీడియో వైరల్‌గా మారింది. తన ఆత్మహత్యకు కారణాలు అందులో వివరించాడు. తన భార్యను ట్రాప్ చేశారని.. ఆమెను కూడా శిక్షించాలి అంటూ వీడియోలో బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. అనంతరం మోహనాచారి బలవన్మరణానికి పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన మోహనాచారికి భార్య, కుమారుడు ఉన్నాడు. అయితే తన భార్యను సచివాలయంకు చెందిన ఓ ఉద్యోగి ట్రాప్ చేశాడంటూ మోహనాచారి ఆత్మహత్య చేసుకున్నాడు. తన ఆత్మహత్యకు గుంటీపల్లి సచివాలయంకు చెందిన ఉద్యోగి కారణం అంటూ బాధితుడు సెల్ఫీ వీడియోలో తెలిపాడు. "నా భార్యను సచివాలయ ఉద్యోగి ట్రాప్ చేసి నాకు దూరం చేశాడు. వారిద్దరిని శిక్షించాలి అంటూ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వినతి చేస్తూ" పలువురికి మోహనాచారి వీడియో కాల్ చేసి ఆపై ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. "ఆ ఉద్యోగితో పాటు నా భార్యను శిక్షించండి. నా 8 ఏళ్ల కుమారున్ని కాపాడండి" అంటూ వీడియో కాల్ ద్వారా సీఎం, డిప్యూటీ సీఎంకు విజ్ఞప్తి చేశాడు బాధితుడు. అనంతరం గ్రామ సమీపంలో ఉన్న క్వారీలో దూకి ఆత్మహత్యకు యత్నించాడు. క్వారీలో దూకడంతో బాధితుడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు గుర్తించి చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ మోహనా చారి మృతి చెందాడు. విషయం తెలిసిన పోలీసులు సెల్ఫీ సూసైడ్‌పై కేసు నమోదు చేశారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**బాలుడి అనుమానాస్పద మృతి**

మరోవైపు విశాఖలో పదమూడేళ్ల బాలుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. అరుష్ అమన్ (13) అనే బాలుడు బాత్రూంలో షూ లేస్‌తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బాలుడి తల్లిదండ్రులు జార్ఖండ్‌లో ఉంటున్నారు. అయితే భార్యాభర్తల మధ్య గొడవల నేపథ్యంలో అమన్ విశాఖలో తాత నివాసంలో ఉంటున్నాడు. ఈక్రమంలోనే బాలుడు ఆత్మహత్య చేసుకోవడం అనుమానాలకు తావిస్తోంది. అయితే బాలుడు ఎక్కువగా మొబైల్‌లో వీడియో గేమ్స్ ఆడుతుంటాడని తాతా వినోద్ కుమార్ షా.. పోలీసులకు తెలిపాడు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

# సెకనుకు రెండు బిర్యానీలు...97 లక్షలకు పైగా ఆర్డర్ చేసిన హైదరాబాదీలు



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** అది పార్టీ అయినా.. సందర్భం ఏదైనా అందరికీ మొదట గుర్తుకు వచ్చేది బిర్యానియే. ఈ వంటకం భారతీయులకు ఇష్టమైన ఎంపికగా నిలిచింది. ఈ క్రమంలో ఆన్‌లైఫుడ్ ఫుడ్ డెలివరీ రంగంలోనే బిర్యానీనే టాప్ ప్లేస్‌లో నిలుస్తూ వస్తున్నది. తాజాగా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది స్విగ్గి. వరుసగా తొమ్మిదో సంవత్సరం ఆన్‌లైన్ ఆర్డర్లలో బిర్యానీ అగ్రస్థానంలో నిలిచి.. భారతీయులకు ప్రియమైన వంటకంగా నిలిచింది. ఈ ఏడాది జనవరి 1 నుంచి నవంబర్ 22 వరకు 8.3 కోట్ల బిర్యానీలు ఆర్డర్ చేయగా.. ప్రతి నిమిషానికి 158 బిర్యానీలు, సెకనుకు రెండు బిర్యానీలు ఆర్డర్ చేశారు. దీని తర్వాత, దోస 2.3 కోట్ల ఆర్డర్‌లతో రెండవ స్థానంలో నిలిచింది. స్విగ్గి 'ఫుడ్ ట్రెండ్ రిపోర్ట్' ప్రకారం.. బిర్యానీ వరుసగా తొమ్మిదవ సంవత్సరం అత్యధికంగా ఆర్డర్లు సాధించింది. 4.9లక్షల చికెన్ బిర్యానీ ఆర్డర్లు వచ్చినట్లుగా పేర్కొంది. ఇందులో హైదరాబాదీలు అత్యధికంగా చికెన్ బిర్యానీని 97 లక్షలకుపైగా ఆర్డర్ చేశారు. ఆ తర్వాత 77 లక్షల ఆర్డర్లతో బెంగళూరు రెండో స్థానంలో, 46 లక్షల ఆర్డర్లతో చెన్నై మూడో స్థానంలో నిలిచాయి. రాత్రి సమయంలో ఎక్కువగా తిన్న ఫుడ్‌లలో చికెన్ బర్గర్ నిలిచింది. రాత్రి 12 నుంచి 2 గంటల మధ్య 18.4లక్షల చికెన్ బర్గర్ ఆర్డర్లు వచ్చాయని స్విగ్గీ రిపోర్ట్ పేర్కొంది. ఇక మసాలా దోసలో బెంగళూరు ఆదిపత్యాన్ని కొనసాగించింది. బెంగళూరు వాసులు జనవరి ఒకటి నుంచి నవంబర్ 22 మధ్య 25లక్షల దోసెలను ఆర్డర్ చేశారు. ఢిల్లీ, చండీగడ్, కోల్‌కతాలో చోలే, ఆలూ పరాఠా, కచోరీలకు ఎక్కువ ఆర్డర్లు వచ్చాయి. ఇక బెంగళూరుకు చెందిన ఓ స్విగ్గీ యూజర్ ఏకంగా ఏడాదిలో పాస్తా కోసం రూ.49,900 వెచ్చించాడు. దాదాపు 55 ఫెటుక్సిన్ ఆల్ఫ్రెడో, 40 మాక్, చీజ్.. 30 స్పఘెట్టి కోసం ఆర్డర్ పెట్టాడు. ఈ ఏడాది లంచ్ కోసం కంటే డిన్నర్‌కి 29శాతం ఎక్కువగా 21.5 కోట్లు ఆర్డర్లు వచ్చాయి.

# రామేశ్వరం ఆలయం వద్ద కలకలం

## బట్టలు మార్చుకునే గదిలో సీసీ కెమెరాలు

**చెన్నై, (క్రైమ్ మిర్రర్):** తమిళనాడు రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం రామేశ్వరం ఆలయం వద్ద షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఆలయ సందర్శనకు వెళ్లిన ఓ భక్తురాలికి చేదు అనుభవం ఎదురైంది. సముద్రతీరంలో దుస్తులు మార్చుకునే గదిలో రహస్య కెమెరా లభ్యమైంది. ఇది చూసిన సదరు భక్తురాలు ఒక్కసారిగా షాక్‌కు గురైంది. పుదుకోట్టైకి చెందిన మహిళ కుటుంబ సభ్యులతో కలిసి రామేశ్వరం ఆలయ సందర్శనకు వెళ్లింది. ఆలయ ఆచారాల్లో భాగంగా అగ్నితీర్థం వద్ద సముద్రస్నానం ఆచరించింది. అనంతరం దుస్తులు మార్చుకునేందుకు తీరం వద్ద ఓ ప్రైవేటు సంస్థ ఏర్పాటు చేసిన గదిలోకి వెళ్లింది. అక్కడ రహస్యంగా ఉంచిన కెమెరాలను గుర్తించింది. ఈ విషయాన్ని వెంటనే కుటుంబ సభ్యులకు, ఆలయ అధికారుల దృష్టికిక తీసుకెళ్లింది. మహిళ ఫిర్యాదుతో అక్కడికి చేరుకున్న పోలీసులు, ఆలయ అధికారులు గదిలో రహస్యంగా అమర్చిన కెమెరాను స్వాధీనం చేసుకున్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు



# పని చేస్తున్న ఇంటికే కన్నం

## 50 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు, నగదుతో ఉడాయించిన భార్యభర్తలు

**గండిపేట్(క్రైం మిర్రర్):** పని చేస్తామని నమ్మబలికి అందరిని నమ్మించి ఇంట్లో ఉన్న 50 లక్షల రూపాయల విలువ చేసే బంగారు ఆభరణాలు, నగదుతో ఉడాయించిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మైపిల్ టౌన్ విల్లా నెంబర్ 20ల కోండల్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నాడు. కొండల్‌రెడ్డితో పాటు అతని భార్య, ఇద్దరు డాక్టర్లు , ఇద్దరు కుమారులు ప్రస్తుతం పీజీ పరీక్షలు రాస్తుండడంతో భార్య కుమారుల వద్ద ఉంటుంది. కోండల్‌రెడ్డి సోమవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో విధులు ముగించుకోని ఇంటికి వచ్చి తన రూమ్‌లో నిద్రకు ఉపక్రమించాడు. వీరి ఇంట్లో పని చేసేందుకు బిహార్‌కు చెందిన నవీన్‌కుమార్‌యాదవ్, భారతి భార్యభర్తలు ఓ ఏజెంట్ బిట్టు ద్వారా పనికి కుదదిరారు. ఇంట్లోని సర్వెంట్ రూమ్‌లో నవీన్‌కుమార్‌యాదవ్‌తో పాటు భారతి ఉంటూ ఇంట్లో పని చేసేవారు నవంబర్ 1వ తేదీ నుంచి వీరు పనికి వచ్చారు. సోమవారం రాత్రి 10 గంటల సమయంలో ఇంటికి వచ్చిన కోండల్‌రెడ్డి భార్యభర్తలు ఇద్దరు నిద్రకు ఉపక్రమించి ఉంటారని భావించి తన రూమ్‌లోకి వెళ్లిపోయాడు. ఉదయం 8 గంటలకు కాఫీ ఇచ్చేందుకు పిలవగా నవీన్‌యాదవ్ రాకపోవడంతో అనుమానంతో కిందకి వచ్చి చూడగా కనిపించలేదు. ఇంట్లో బీరువా తెరిచి ఉండడంతో పాటు నగదుతో పాటు 50 లక్షల విలువ చేసే డైమండ్ రింగులు, డైమండ్ నెక్లస్‌తో పాటు విలువైన బంగారు వస్తువులు కనిపించలేదు. సీసీ కెమెరాలు పరిశీలించగా సోమవారం రాత్రి 8 గంటల సమయంలో భార్యభర్తలిద్దరూ రెండు బ్యాగులతో ఇంట్లో నుంచి బయటకు వెళ్లినట్లు రికార్డు అయింది. దీంతో రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఐటీ ఉద్యోగాలు.. ఇంకొన్నాళ్లు ఇంతే!

భారతీయ ఐటీ సేవల పరిశ్రమలో 2025%-%26 రెండవ అర్ధ భాగం నాటికి వృద్ధి ఊపందుకునేంత వరకు నియామకాలు సమీప కాలంలో తక్కువ స్థాయిలోనే ఉంటాయని రేటింగ్స్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేసింది. ఇక్రా నివేదిక ప్రకారం.. యుఎస్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయడం వల్ల తక్షణ కాలంలో కొంత విధానపర అనిశ్చితి ఏర్పడవచ్చు. అనిశ్చిత స్థూల ఆర్థిక వాతావరణం మధ్య యూఎస్, యూరప్‌లోని కీలక మార్కెట్లలో కస్టమర్లు సాంకేతికతపై తక్కువ వ్యయం చేయడంతో 6%-%8 త్రైమాసికాల్లో భారతీయ ఐటీ సేవల కంపెనీలకు డిమాండ్ తగ్గింది. తక్కువ అట్రిషన్, ఉద్యోగుల వినియోగాన్ని పెంచడంపై దృష్టి పెట్టడం వంటి అంశాలు కూడా నియామకాల్లో మందగమనానికి కారణం అయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం క్యూ2లో కొంత రికవరీ ఉన్నప్పటికీ.. 2025%-%26 అక్టోబర్%-%మార్చి నాటికి వృద్ధి ఊపందుకుంటున్నంత వరకు సమీప కాలంలో నియామకాలు తక్కువగానే ఉంటాయి.

**నైపుణ్యాన్ని పెంచుతున్నాయి..**

2021%-22, 2022-%23 కాలంలో జోడించిన ఉద్యోగుల వినియోగం పెరుగుదల 2023%-24, 2024-%25 క్యూ1లో ఐటీ సేవల కంపెనీల నియామకాలపై ఒత్తిడి తెచ్చింది. అట్రిషన్ స్థాయిల పెరుగుదలతో పాటు, ఇక్రా ఎంచుకున్న కంపెనీలకు 2024%-%25 క్యూ1 వరకు ఏడు త్రైమాసికాల్లో నికర ఉద్యోగుల చేరిక ప్రతికూలతకు దారితీసింది. ఈ జాబితాలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, టెక్ మహీంద్రా, విప్రో లిమిటెడ్ ఉన్నాయి.

జనరేటివ్ (జెన్) ఏఐ వేగంగా ప్రవేశిస్తున్నందున ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత వ్యాపార అవకాశాలను అన్వేషించడం ద్వారా అన్ని ప్రముఖ ఐటీ సేవల కంపెనీలు తమ ఉద్యోగులకు నైపుణ్యాన్ని పెంచుతున్నాయి. కోవిడ్‌కు ముందు ఉన్న స్థాయిలతో పోలిస్తే ఇది తాజా నియామకంలో మొత్తం నియంత్రణకు దారితీసే అవకాశం ఉందని అంచనా. ఉద్యోగుల ఉత్పాదకతను మెరుగుపరచడం కోసం జనరేటివ్ ఏఐ విస్తృత స్వీకరణ ప్రభావం రాబోయే కొన్ని సంవత్సరాలలో కనిపిస్తుందని ఇక్రా నివేదిక తెలిపింది.

**డిమాండ్ నియంత్రణతో..**

నివేదిక రూపకల్పనకు ఇక్రా ఎంచుకున్న కంపెనీల్లో ఒక్కో ఉద్యోగికి సగటు ఆదాయం 2019%-%20 నుంచి 2023%-%24లో దాదాపు 50,000 డాలర్ల వద్ద స్థిరంగా ఉంది. 12 నెలల అట్రిషన్ రేటు 2021%-%22 క్యూ4, 2022%-%23 క్యూ1 సమయంలో దాదాపు 23 శాతానికి చేరుకుంది. నియామకాలు పెద్ద ఎత్తున జరగడం, ఆ తరువాత డిమాండ్%-%సరఫరా అసమతుల్యత ఇందుకు కారణం.యూఎస్, యూరప్‌లోని కీలక మార్కెట్లలో డిమాండ్ నియంత్రణ కారణంగా ఐటీ సేవల కంపెనీల ద్వారా తక్కువ నియామకాలతో అట్రిషన్ క్రమంగా క్షీణించింది. ఇక్రా నమూనా కంపెనీల అట్రిషన్ రేటు 2023%-%24 క్యూ3 నుండి దాదాపు 13 శాతం వద్ద స్థిరీకరించడం ప్రారంభించింది.

# నార్సింగి మున్సిపాలిటీ సాధారణ కౌన్సిల్ సమావేశం

## రూ.21.41 కోట్ల నిధులు ఖర్చుకు ఆమోదం.

**గండిపేట్(క్రైం మిర్రర్):** నార్సింగి మున్సిపాలిటీ సాధారణ కౌన్సిల్ సమావేశం మంగళవారం జరిగింది. చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అధ్యక్షతన ఈ సమావేశంలో వివిధ అభివృద్ధి పనులకు గాను 21.41 కోట్ల నిధుల ఖర్చుకు ఆమోదించారు. సీసీ రోడ్డు పనులకు 1.35 కోటుల బీటీ రోడ్డు పనులకు 62 లక్షలు, డ్రైనేజీ పనులకు 1.40 కోట్లు, కమ్యూనిటీహాల్ పనులకు 6.65 కోట్లు, వైకుంతదామం పనులకు 50 లక్షలు, వీధిదీపాల పనులకు 70 లక్షలు, ప్రహరీ గోడల నిర్మాణం కోసం 35 లక్షలు, శానిటేషన్ పనులకు 1.03 కోట్లు, జంక్షన్ డెవలప్‌మెంట్ పనులకు 50 లక్షలు, వాటర్ పైప్‌లైన్ పనులకు 4.69 కోట్లు, చెత్తను తరలించటానికి రెండు కోట్లు, ఇతర పనులకు 1.62 కోట్లు ఖర్చు చేసేందుకు తీర్మాణం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోపాల విజయ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమీషనర్ టి.కృష్ణమోహన్‌రెడ్డి, డిఈ కె.నరేష్‌కుమార్, మేనేజర్ యేగేష్, మున్సిపల్ ఏఈ శ్రీనిఆవస్, మున్సిపల్ అకౌంట్ ఆఫీసర్ వి.కృష్ణయ్య, జలమండలి, విద్యుత్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరాలకు మంచి స్పందన





## మైసిగండిలో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత వైద్య శిబిరాలకు ప్రజల నుంచి భారీ స్పందన వస్తోంది. ఈ ఉచిత వైద్య శిబిరాలకు ప్రజలు భారీ సంఖ్యలో వచ్చి ఉచితంగా వైద్య సేవలు పొందుతున్నారు. కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామపంచాయతీలో మంగళవారం తలకొండపల్లి జెడ్పిటిసి తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కు చెందిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య ఆరోగ్య శిబిరానికి ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు, కడ్తాల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరత్ నాయక్, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఆనంద్, మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ లతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు ఉప్పల అఖిల్ పరీక్షలు చేసి అనంతరం అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగపరచుకొని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో సుమారుగా 211 మందికి పైగా రోగులను పరీక్షించి మందులు అందజేసినట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ సేవియా నాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ పాండు నాయక్, మాజీ ఎంపీటీసీ రమేష్, నాయకులు భీమ్లా నాయక్, బిమ్లాల్, భాస్కర్, బిక్య, మహేష్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2024

## డైనమిక్ చోటే ఖాన్ కరాటే ఆర్గనైజేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో కరాటే పోటీలు

## కరాటే పోటీలో సత్తా చూపిన బాలాపూర్ ఎస్ ఆర్ డిజి విద్యార్థులు

## డిజి పాఠశాల విద్యార్థులను అభినందించిన ఆర్గనైజేషన్ టీమ్

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ లోని ఎస్ ఆర్ డిజి స్కూల్ విద్యార్థులు కరాటేలో ఉత్తమ ప్రతిభను కనబరిచారు, ఇటీవలే ఈ నెల 22వ. తేదీలో మేడ్చల్ లో నిర్వహించిన నేషనల్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2024 ను డైనమిక్ చోటే ఖాన్ కరాటే ఆర్గనైజేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో కరాటే పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ప్రముఖ సినీ నటుడు కరాటే లెజెండ్ సుమన్ తల్వార్ ముఖ్య అతిధిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు.ఈ యొక్క పోటీలలో వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన విద్యార్థులు కరాటే పోటీలో పాల్గొన్నారు.అందరిలో కన్నా బాలాపూర్ ఎస్ ఆర్ డిజి స్కూల్ విద్యార్థులు కరాటే పోటీలో పాల్గొని మహేశ్వరి 2వ.స్థానం, వర్షిత్ 3వ.స్థానంలో నిలిచారు, ఇంత చిన్న వయస్సులో నేషనల్ కరాటే పొలిటిలో పాల్గొని విజయం సాధించడం గర్వాంగా ఉందన్నారు,జోనల్ ఇంచార్జ్ సుమలత ఇలాంటి విజయాలు మరెన్నో తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిజి స్కూల్ ప్రిన్సిపాల్ సభనా బేగం,శ్రీ వాసన్ ఆఫ్ ఎక్స్ లెన్స్ అకాడమీ కోచ్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# ఏసు దీవెనలు ప్రతి ఇంటిల్లిపాదికీ అందాలి

**మోత్కుపల్లి మాజీ సర్పంచ్ రాంచందర్(రత్నం)**



చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):గ్రామ,మండల ప్రజలందరిపై ఏసుప్రభువు దీవెనలు ఉండాలని మొయినాబాద్ మండలం మోత్కుపల్లి మాజీసర్పంచ్ రాంచందర్ (రత్నం)కాంక్షిస్తూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ..క్రిస్మస్ అంటే కేవలం పండుగే కాదు..మనిషిని సన్మార్గంలో నడిపే దైవిక భావన అని,జీసస్ తన జీవితం ద్వారా సన్మార్గానికి బంగారు బాటలు వేశారన్నారు.మానవత్వాన్ని చాటే ఏసుప్రభువు బోధనలు ప్రపంచాన్నే ఎంతగానో ప్రభావితం చేశాయని,జీసస్ జీవించిన జీవనగమనం నేటికీ అందరికీ ఆచరనీయమని రత్నం పేర్కొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.